


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


హెచ్ఐవీపై పోరు మరింత ఉధృతం 6



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడితో దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. దేశ సమగ్రత- భద్రత విషయంలో ప్రజలు ఏకతాటిపైకి రావాలి. ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధిలో దూసుకెళ్తోంది. భారతదేశాన్ని చూసి ఓర్వలేకే ఇలాంటి విధ్వంస దాడులకు పూనుకుంటున్నారు. సుస్థిర ప్రభుత్వం, సమర్థ నాయకత్వమున్న భారత్‌ను టెర్రరిస్టులు ఏమీ చేయలేరు. ఏదో చేయగలమనుకోవడం వారి అవివేకం. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖవాసి చంద్రమౌళి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఉగ్రదాడిలో రాష్ట్రవాసులు ఇద్దరు అశువులుబాశారు. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.

*- సీఎం చంద్రబాబునాయుడు*

## దేశ భద్రత విషయంలో
# ప్రజలు ఒక్కటవ్వాలి



- ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ దూసుకెళ్తోంది
- దేశ ప్రగతిని అడ్డుకోవడం ఎవ్వరితరం కాదు...
- విశాఖలో సీఎం చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన
- ఉగ్రదాడిలో అశువులుబాసిన చంద్రమౌళికి నివాళి
- కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం

2

## ఉన్నఫళాన
# దేశంవీడండి!



- పాక్ పర్యాటకులు దేశంనుంచి వెళ్లాలన్న భారత్
- ఉగ్రదాడిని తీవ్రంగా పరిగణించిన వైనం
- మోదీ నేతృత్వంలోని భద్రతా కేబినెట్ కఠిన నిర్ణయాలు
- పాక్ పౌరులను అనుమతించేది లేదని హెచ్చరిక
- అటారీ- వాఘా చెక్‌పోస్టు తక్షణమే నిలిపివేత
- పాక్‌తో సింధు జలాల ఒప్పందానికి బ్రేక్

4

# బాలికలదే పైచేయి



- టెన్త్ ఫలితాలు ఆనందాన్నిస్తోంది : లోకేశ్
- మే 19నుంచే సప్లిమెంటరీ అంటూ ప్రకటన

4



## బీసీ గురుకులాల
# ప్రభంజనం



- 95 శాతం ఉత్తీర్ణతతో సంచలనం
- 29 స్కూళ్లలో నూరుశాతం ఫలితాలు
- బీసీ సంక్షేమ మంత్రి సవిత హర్షం

6

భౌతిక కాయంపై 53చోట్ల కత్తిపోట్లు...

# జీర్ణించుకోలేకపోతున్నా..!

- రాష్ట్రంలో ఇంతటి ఘోరమైన వ్యక్తులున్నారా?
- తెదేపా నేత వీరయ్యచౌదరి హత్యపై సీఎం చంద్రబాబు
- కుటుంబాన్ని ఓదార్చి.. భౌతిక కాయం వద్ద నివాళి
- దుర్మార్గుల సమాచారం తెలిస్తే ఇవ్వాలని విజ్ఞప్తి
- నిందితులను పట్టుకుని శిక్షించేదాకా వదలం..
- బాధిత కుటుంబానికి ఎల్లవేళలా తోడుంటామన్న బాబు

3



## ఎస్సీ యువతకు
# నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి

సీడాప్, నెడ్‌క్యాప్‌ల మధ్య అవగాహన ఒప్పందం




7



## వీరయ్యచౌదరి కేసులో పురోగతి

- అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వెలుగుచూస్తున్న రాజకీయ కోణం

4

## హజ్ యాత్రికుల
## ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

- హజ్ ఇన్‌స్పెక్టర్లకు ఆన్‌లైన్‌లో సీపీఆర్‌పై శిక్షణ
- న్యాయ, మైనార్టీ సంక్షేమ మంత్రి ఫరూక్

7



చైతన్యరథం

# దేశ భద్రత విషయంలో ప్రజలు ఒక్కటవ్వాలి

- ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ దూసుకెళ్తోంది
- దేశ ప్రగతిని అడ్డుకోవడం ఎవ్వరితరం కాదు...
- విశాఖలో సీఎం చంద్రబాబు నాయుడు ఉద్ఘాటన
- ఉగ్రదాడిలో అశువులుబాసిన చంద్రమౌళికి నివాళి
- కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం



విశాఖపట్నం (చైతన్య రథం): జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడితో దేశ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, దేశ సమగ్రత- భద్రత విషయంలో ఏకతాటిపైకి రావాలని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో అభివృద్ధిలో దూసుకెళ్తున్న భారతదేశాన్ని చూసి ఓర్వలేక ఇలాంటిదాడులు చేస్తున్నారన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన విశాఖవాసి జెవిఎస్ చంద్రమౌళి భౌతికకాయాన్ని విశాఖపట్నం వెళ్లి సందర్శించిన ఏపీ సీఎం చంద్రబాబు... నివాళి అర్పించారు.

చంద్రమౌళి మృతదేహంపై జాతీయజెండా కప్పారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

### ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి

జమ్మూకాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడి ముందస్తు ప్రణాళిక ప్రకారమే జరిగిందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'విహారయాత్రకు వెళ్లిన వారిపై విచక్షణారహితంగా దాడులు జరిపారు. రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ ఎస్బీఐ ఉద్యోగి చంద్రమౌళి, ఐటీ ఉద్యోగి మధుసూధన్ టెర్రరిస్టుల దాడిలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఇద్దరు వ్యక్తులు వచ్చి ఒక్కసారిగా కాల్పులతో విరుచుకుపడ్డారని ప్రత్యక్షసాక్షి శశిధర్ చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని చంద్రబాబు ప్రకటించారు.

### అభివృద్ధిని చూసి ఓర్వలేక దాడులు

ప్రధాని మోదీ నాయకత్వంలో మన దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. నాలుగేళ్లుగా జమ్మూకాశ్మీర్‌లో కేంద్రం తీసుకున్న చర్యలు సత్ఫలితాలిస్తున్నాయి. ఉపాధి, అభివృద్ధికి నాంది పలకడంతోపాటు ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు. ఈ సమయంలో ఉగ్రదాడి బాధాకరం. టెర్రరిస్టులు భారత్‌ను ఏంచేయలేరు. మన దేశంలో సుస్థిర ప్రభుత్వం ఉంది. సమర్థవంతమైన నాయకత్వం ఉంది. ఇలాంటి చిన్న చిన్న సంఘటనలతో ఏదో చేద్దామనుకోవడం వారి అవివేకం. అమెరికా వైస్ ప్రెసిడెంట్ మన దేశానికి రావడం, మన ప్రధాని విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో దాడి వెనుక కుట్ర కోణం ఉండే ఉంటుంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితులు వచ్చినప్పుడు దేశమంతా సమైక్యంగా నిలబడాలి. ప్రధాని మోదీ నాయత్వంలో కేంద్రం చేసే ప్రతి కార్యక్రమానికి సంఘీభావం తెలపాలని చంద్రబాబు ఉద్ఘాటించారు.

### దేశ భద్రతను దెబ్బతీయాలని చూసేవారి ఆటలు సాగవు

దేశ సమగ్రత, భద్రతను దెబ్బతీయాలని చూసేవారి ఆటలు సాగవు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి. కాశ్మీర్ ఉగ్రదాడి నేపథ్యంలో విశాలమైన తీరప్రాంతమున్న మన రాష్ట్ర భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటాం. పోలీస్ వ్యవస్థను సమర్థవంతంగా నడిపిస్తాం. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ముందుకువెళ్తాం. మేధావులు, ప్రజలు, వివిధ వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలి. క్లిష్ట సమయంలో కేంద్రానికి పూర్తిగా సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.











## ఉగ్రవాదం, హింసతో లక్ష్యాలు సాధించలేరు

**- సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): ఉగ్రవాద చర్యలు సమాజంపై మాయని మచ్చ అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉగ్రవాదం, హింస ద్వారా లక్ష్యాలేమీ సాధించలేరని చరిత్ర చెప్తోందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సీఎం 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. ఈ దారుణమైన చర్యకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన తెలుగువారు చంద్రమౌళి, మధు సూదన్‌కు సీఎం సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాలకు జరిగిన నష్టాన్ని భరించే శక్తి పొందాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొంటూ చంద్రబాబు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జీర్ణించుకోలేకపోతున్నా..!

## భౌతిక కాయంపై 53చోట్ల కత్తిపోట్లు...

- రాష్ట్రంలో ఇంతటి ఘోరమైన వ్యక్తులున్నారా?
- తెదేపా నేత వీరయ్యచౌదరి హత్యపై సీఎం చంద్రబాబు
- కుటుంబాన్ని ఓదార్చి.. భౌతిక కాయం వద్ద నివాళి
- దుర్మార్గుల సమాచారం తెలిస్తే ఇవ్వాలని విజ్ఞప్తి
- నిందితులను పట్టుకుని శిక్షించేదాకా వదలం..
- బాధిత కుటుంబానికి ఎల్లవేళలా తోడుంటామన్న బాబు





ఒంగోలు (చైతన్య రథం): తెదేపా నేత వీరయ్య చౌదరి హత్యోదంతంపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు వెళ్లిన ముఖ్యమంత్రి... వీరయ్యచౌదరి భౌతిక కాయానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ధైర్యం చెప్పారు.

అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. ఘటనపై అన్ని కోణాల్లో ముమ్మర దర్యాప్తు జరుగుతోందని, 12 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హత్య చేసింది స్థానికులా.. కిరాయి గూండాలా.. దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తెదేపా ప్రభుత్వ హయాంలో హింసకు తావులేదన్నారు. ఈ దుర్మార్గానికి పాల్పడిన వారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు.

### ఢిల్లీలో ఉండగా తెలిసింది.. గొప్ప నేతను కోల్పోవడం బాధాకరం

"నేను ఢిల్లీలో ఉన్నప్పుడు వార్త తెలిసింది. వెంటనే ఎస్పీతో మాట్లాడాను. హత్య జరిగిన విధానం చూస్తే.. కరడుగట్టిన నేరస్థులు సైతం చేయని రీతిలో ఉంది. భౌతికకాయంపై 53చోట్ల కత్తిపోట్లు ఉన్నాయి. ఇది చూసిన తర్వాత రాష్ట్రంలో ఇలాంటి ఘోరమైన వ్యక్తులు కూడా ఉన్నారా? అనిపిస్తోంది. వీరయ్య చౌదరి మంచి నాయకుడు. సమర్థమంతమైన వ్యక్తి.



యువగళం సందర్భంలో 100 రోజులపాటు లోకేశ్‌తో తిరిగారు.

అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో అండగా నిలబడ్డారు. పార్టీకి ఒక సమర్థమైన వ్యక్తిగా పనిచేశారు. ఈ మండలంలో 10వేల ఓట్లు మెజార్టీ సాధించే పరిస్థితులో ఉన్నాడంటే ఎంత మంచి నాయకుడో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి మంచి నేతను కోల్పోవడం బాధాకరం. వీరయ్యచౌదరి హత్యకు కారణాల్ని పరిశీలిస్తున్నాం. వ్యక్తిగత కక్షలా.. ఆర్థిక వ్యవహారాలా? రాజకీయంగా ఎదుగుదల తట్టుకోలేక చేశారా? అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### తెలిస్తే.. సమాచారం ఇవ్వండి


'విభేదాలు వచ్చినప్పుడు హత్యలకు పాల్పడటం రాక్షస మనస్తత్వం. ఇలాంటి ఘోరాలు జరగడాన్ని జీర్ణించుకోలేకపోతున్నా. నేర రాజకీయాలు చేసేవారిని ఉపేక్షించం. ఈ ఘటనలో నిందితుల గురించి తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్ 9121104784కు చెప్పాలని కార్యకర్తలు, సామాన్య ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిని నూటికి నూరు శాతం పట్టుకొని శిక్షిస్తాం. హత్యా రాజకీయాలు చేసే వ్యక్తులు, హత్యలు చేసే వ్యక్తులకు ఒకటే హెచ్చరిస్తున్నా.. ఇలాంటి తప్పుడు పనులు చేసిన మీరు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని గుర్తుంచుకోండి' అని సీఎం హెచ్చరించారు.

### నిందితుల్ని పట్టుకొని శిక్షించేదాకా వదలం

వీరయ్య చౌదరి భార్య, కుమారుడితో మాట్లాడుతుంటే.. అసలు వాళ్లకు ఏమీ తెలియదు. ఆయన మిత్రులు, బంధువులతో, డ్రైవర్‌తో మాట్లాడాను. ఈ ఘటన జరిగినప్పుడు ఆఫీస్‌లో ఆయనతోపాటు ఉన్న వ్యక్తినీ మెడపై కత్తి పెట్టి బెదిరించారు. ఎవరూ గుర్తు పట్టకుండా నిందితులు ముసుగు వేసుకొని ఈ కిరాతకానికి ఒడిగట్టారు. ఏదేమైనా నిందితుల్ని పట్టుకొని శిక్షించి.. వీరయ్య చౌదరి ఆత్మకు శాంతి కలిగేలా చేస్తాం. ఈ ఘటనకు సంబంధించి ఏ సమాచారం ఉన్నా ఇవ్వండి. ఎవరినీ వదిలిపెట్టం. దొరికే వరకూ గాలిస్తాం. నిందితుల్ని పట్టుకొనే వరకు దర్యాప్తు కొనసాగుతుంది' అన్నారు.

### పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా.. అధైర్యపడొద్దు..

వీరయ్య చౌదరి కుటుంబానికి అండగా ఉంటాం. ఆదుకుంటాం. మా కుటుంబ సభ్యుల మాదిరిగానే చూసుకుంటాం. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దు. పార్టీ కుటుంబ పెద్దగా నేనున్నా. మీకు అండగా ఉంటాను. ఇలాంటి దుర్మార్గులు, నేర రాజకీయాలు చేసేవారిని తుదముట్టించేంత వరకు ఈ పోరాటం ఆగదు. రాష్ట్రంలో గత ఐదేళ్లు చూశాం. నేర చరిత్రకు మళ్లీ ఒకసారి శ్రీకారం చుట్టే పరిస్థితి కనిపించింది. హత్యలు చేయడం నీచమైన, దుర్మార్గమైన చర్య. ఈ హత్యోదంతాన్ని ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు. నిందితుల్ని పట్టుకుంటాం. శిక్షిస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు వెంట మంత్రులు అనిత, ఆనం, డోలా, ఎంపీ మాగుంట, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు.







# ఉన్నఫళాన వెళ్లిపొండి!

- పాక్ పర్యాటకులు దేశం నుంచి వెళ్లాలన్న భారత్
- ఉగ్రదాడిని తీవ్రంగా పరిగణించిన వైనం
- మోదీ నేతృత్వంలోని భద్రతా కేబినెట్ కఠిన నిర్ణయాలు
- పాక్ పౌరులను అనుమతించేది లేదని హెచ్చరిక
- అటారీ- వాఘా చెక్‌పోస్టు తక్షణమే నిలిపివేత
- పాక్‌తో సింధు జలాల ఒప్పందానికీ బ్రేక్



ఢిల్లీ (చైతన్య రథం): ప్రధాని మోదీ నేతృత్వంలో భద్రతా కేబినెట్ కమిటీ బుధవారం సమావేశమైంది. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి భేటీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి జై శంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ తదితరులు హాజరైనట్టు సమాచారం. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై చర్చ, స్పందించాల్సిన తీరు, భద్రతా చర్యలు.. తదితర అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దాడి ఘటన గురించి ప్రధాని మోదీకి వివరించిన అమిత్ షా.. తదనంతరం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కమిటీలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఉన్నప్పటికీ.. అమెరికా పర్యటనలో ఉన్నందున హాజరుకాలేదు. అయితే, దాడి ఘటన నేపథ్యంలో ముందస్తుగా పర్యటన ముగించుకొని ఆమె స్వదేశానికి బయలుదేరారు. సమావేశంలో కేబినెట్ కార్యదర్శి టీవీ సోమనాథన్, రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ సహా ప్రధానమంత్రి ఇద్దరు ప్రిన్సిపల్ కార్యదర్శులు పీకే మిశ్రా, శక్తికాంతదాస్‌లు పాల్గొన్నారు. అంతకుముందు పహల్గాం ఉగ్రదాడిపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించిన ఆయన.. భారత్ త్వరలోనే దీటుగా బదులిస్తుందన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని.. దీనిని ఎదుర్కోవడంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని చెప్పారు.

ఇదిలావుంటే.. జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని భారత్ అత్యంత తీవ్రంగా పరిగణించింది. పహల్గాం దాడి నేపథ్యంలో ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పెహల్గాం ఉగ్రదాడి వెనుక పాక్ హస్తం ఉందని పేర్కొన్న కేంద్రం.. ఆ దేశ పర్యాటకులు భారత్‌ను వీడాలని తేల్చి చెప్పింది. పాకిస్థాన్ పర్యాటకులతో పాటు ప్రత్యేక వీసాదారులు 48 గంటల్లో భారత్‌ను వీడాలని ఆదేశించింది. ఈ మేరకు భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీలో తీసుకున్న నిర్ణయాలను భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మీడియాకు వెల్లడించారు. పాక్ పౌరుల్ని భారత్‌లోకి అనుమతించ రాదని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. రాయబార కార్యాలయాల సిబ్బందిని 55నుంచి 30కి తగ్గించాలని కేంద్రం నిర్ణయించింద న్నారు. అటారీ- వాఘా చెక్‌పోస్టును తక్షణమే నిలిపివేస్తున్నట్టు చెప్పిన కేంద్రం.. పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని నిర్ణయించిందన్నారు. ప్రత్యేక వీసాలను నిలిపి వేస్తున్నట్టు వెల్లడించారు. ఇప్పటికే సరిహద్దు దాటిన వారు మే 1లోగా వెళ్లిపోవాలని మిస్రీ తెలిపారు.

## జమ్మూకశ్మీర్‌లో ఎదురుకాల్పులు

**భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య భీకర పోరు**

జమ్మూకశ్మీర్లో మరోసారి కాల్పుల మోత మోగింది. కుల్గాంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య భీకరంగా ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఇద్దరు ఉగ్రవాదుల్ని భారత్ సైన్యం మట్టుబెట్టిన కొన్ని గంటలకే తంగ్మార్గ్ ప్రాంతంలో ఎదురు కాల్పులు జరుగుతున్నాయి. ఎన్‌కౌంటర్‌లో 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' కీలక కమాండర్ భద్రతా బలగాలకు చిక్కినట్టు సమాచారం. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. నిన్నటి పహల్గాం ఘటనకు పాల్పడింది తామేనంటూ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. మరోవైపు బుధవారం తెల్లవారుజామున ఇద్దరు ఉగ్రవాదులు భారత్‌లోకి చొరబడేందుకు యత్నిస్తుండగా.. వారిని సైన్యం కాల్చి చంపింది. ఎన్‌కౌంటర్ అనంతరం భారీగా మందుగుండు సామగ్రి, ఆయుధాలు, పాకిస్థాన్ కరెన్సీని భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.



## బాలికలదే పైచేయి

**- టెన్త్ ఫలితాలు ఆనందాన్నిస్తోంది: లోకేశ్**

**- మే 19నుంచే సప్లిమెంటరీ అంటూ ప్రకటన**

అమరావతి (చైతన్య రథం): ఏపీ పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 81.14 శాతం ఉత్తీర్ణత నమోదైంది. పరీక్షలకు మొత్తం 6,14,459 మంది విద్యార్థులు హాజరుకాగా.. వారిలో 4,98,585 మంది ఉత్తీర్ణత సాధించినట్టు మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఫలితాల్లో 93.90 శాతం ఉత్తీర్ణతతో పార్వతీపురం మన్యం జిల్లా అగ్రస్థానంలో ఉండగా.. అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. బాలికల్లో 84.09 శాతం, బాలురలో 78.31 శాతం పాసయ్యారు. 1,680 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించాయి. మే 19నుంచి 28వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఫలితాలను వెల్లడిస్తూ.. ఎక్స్ వేదికపై మంత్రి నారా లోకేశ్ ఒక పోస్టు పెట్టారు. 'ఈ ఏడాది 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే.. 4,98,585మంది ఉత్తీర్ణులై 81.14శాతం ఉత్తీర్ణత సాధించడం ఆనందంగా ఉంది. పార్వతీపురం మన్యం జిల్లా 93.90శాతంతో అగ్రస్థానంలో ఉండటం, 1,680 పాఠశాలలు 100శాతం ఫలితాలు సాధించడం చూసి సంతోషం కలుగుతోంది. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు. విజయం సాధించని వారు నిరుత్సాహపడకండి. జీవితం రెండో అవకాశాన్నిస్తుంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 19నుండి 28 వరకూ జరుగుతాయి. ఇది విజయం సాధించడానికి మరొక అవకాశం' అంటూ విద్యార్థులకు పిలుపునిచ్చారు.



## వీరయ్యచౌదరి కేసులో పురోగతి

**అనుమానితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

ఒంగోలు (చైతన్య రథం): రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తెదేపా నేత వీరయ్య చౌదరి హత్య కేసు విచారణలో ఒంగోలు పోలీసులు కొంత పురోగతి సాధించారు. గుంటూరు జిల్లా పొన్నూరులో ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. వీరంతా రేషన్ బియ్యం తరలించే మాఫియాకు చెందినవారిగా పోలీసులు చెబుతున్నారు. గతంలో వాసు అనే బియ్యం వ్యాపారిని ఈ మాఫియా హత్య చేసింది. తాజాగా ఆ కారణంగానే వీరయ్య చౌదరి సైతం హత్యకు గురైనట్ల పోలీసులు భావిస్తున్నారు. అయితే, వీరయ్య చౌదరి హత్య అనంతరం ఒంగోలుకు చెందిన ఓ రేషన్ మాఫియాకు చెందిన కీలక వ్యక్తి కనిపించకుండా పోవడంపై పోలీసులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా అతడి ఆచూకీ గుర్తించేందుకు సెల్‌ఫోన్ సిగ్నల్స్‌ను సాంకేతికంగా పరిశీలించిన క్రమంలో అతడికి సన్నిహితులుగా ఉన్న ఐదుగురిని అనుమా నితులుగా అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం వారిని ఒంగోలుకు తరలిస్తున్నారు. ఈ ఐదుగురిని విచారించడం ద్వారా అసలు నిందితులు ఎవరో తెలుసుకోవచ్చని భావిస్తున్నారు.

### వెలుగుచూస్తున్న రాజకీయ కోణం

వీరయ్య చౌదరి హత్యోదంతంలో రాజకీయ కోణం వెలుగులోకి వచ్చింది. నాగులుప్పలపాడు మండల వైకాపా నేత పాత్రపై అనుమానాలు వ్యక్త మవుతున్నాయి.ప్రస్తుతం ఆనేత పరారీలో ఉన్నాడు. అతడు వైకాపా హయాంలో రేషన్ బియ్యం వ్యాపారం చేశాడు. కూటమి ప్రభుత్వం వచ్చాకా అదే దందా కొనసాగించాడు. ఆయన వ్యాపారానికి వీరయ్యచౌదరి అడ్డుకట్ట వేశారు. దీంతో తెదేపా లోకి వచ్చేందుకు యత్నించాడు. అతడు రాకుండా వీరయ్య చౌదరి అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలోనే దాడి జరిగినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఈ కేసులో నిందితుల కోసం 12 బృందాలతో పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు.

### హత్య ఎలా జరిగిందంటే..

నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలుకు చెందిన ముప్పవరపు వీరయ్య చౌదరికి మద్యం సిండికేట్ వ్యాపారిగా పేరుంది. స్థిరాస్తి వ్యాపారం చేసే ఈయన బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధికార ప్రతినిధిగా గత ఎన్నికల్లో పనిచేశారు. ఒంగోలు రెవెన్యూ కాలనీలోని ఓ భవనం రెండో అంతస్తులో ఇంటిని అద్దెకు తీసుకుని వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. వ్యక్తిగత పని నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లిన ఆయన మంగళవారం ఒంగోలులోని తన కార్యాలయానికి తిరిగొచ్చారు. సాయంత్రం 7.35 గంటల సమయంలో రెండు ద్విచక్రవాహనాలపై ముఖాలకు రుమాళ్లు కట్టుకొని నలుగురు వ్యక్తులు అక్కడికి వచ్చారు. వస్తూనే వీరయ్యచౌదరిపై కత్తులతో విచక్షణారహితంగా దాడి చేశారు.

ఛాతీ, గొంతు, పొట్టపై పదిహేనుసార్లు కత్తితో పొడిచి పారిపోయారు. ఆ సమయంలో వీరయ్య వెంట ఆఫీస్ బాయ్ మాత్రమే ఉన్నారు. అతని కేకలు విని పక్కన భవనంలోనుంచి ఓ యువకుడు బయటికి రాగా.. నిందితులు కత్తితో బెదిరించి పరారయ్యారు. దాడిలో తీవ్రంగా గాయపడిన వీరయ్య చౌదరిని తొలుత కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మరో ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతి చెందినట్లు అక్కడి వైద్యులు ధ్రువీకరించారు.



# కూటమి సంకల్పంతో క్రీడాభివృద్ధి

- రాయలసీమకు తలమానికమైన తిరుపతిలో క్రీడల అభివృద్ధి
- శాప్ ఆధ్వర్యంలో అత్యుత్తమ క్రీడాసౌకర్యాలు: మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- క్రీడాభివృద్ధికే ప్రభుత్వ ప్రాధాన్యం: ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు
- తిరుపతిని క్రీడాహబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: శాప్ ఛైర్మన్ రవినాయుడు
- రెండు నెలల్లో రూపురేఖలు మారిన స్పోర్ట్స్ కాంప్లెక్స్
- అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో క్రీడాసదుపాయాలు: కలెక్టర్ వెంకటేశ్వర్



తిరుపతి (చైతన్య రథం): రాయలసీమకు తలమానికమైన తిరుపతిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో శాప్ ఆధ్వర్యంలో క్రీడాసదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని క్రీడామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఇంటిగ్రేటెడ్ మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని ఏర్పాటు చేశామన్నారు. తాజాగా తిరుపతి ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో చేపట్టిన అత్యాధునికీకరణ పనులను ముఖ్యఅతిథిలుగా హాజరైన తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, శాప్ ఛైర్మన్‌లతో కలిసి ప్రారంభించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆధునీకరించిన ఎన్టీఆర్ క్రీడావికాస కేంద్రం, రైఫిల్ షూటింగ్ రేంజ్, మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహావిష్కరణ, స్విమ్మింగ్ పూల్, మల్టీపర్పస్ స్పోర్ట్స్ ఎరీనా, పికిల్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, విద్యుత్ లైటింగ్ అధునికీకరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మంత్రి మండిపల్లి మాట్లాడుతూ శాప్ ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీ, సీఎస్ఆర్ నిధులు రూ.4కోట్లతో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. క్రీడాకారులకు మెరుగైన వసతులను కల్పించడంతోపాటు పేద క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేశానికి ఆదర్శవంతంగా హైదరాబాద్‌లో ఆనాడే అత్యుత్తమ క్రీడాసదుపాయాలను సీఎం చంద్రబాబునాయుడు నెలకొల్పారన్నారు. క్రీడాకారులకు మేలు చేయడంతోపాటు వారికి గౌరవాన్ని కిరీటంగా అందజేయాలనే లక్ష్యంతో ఆయన పనిచేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా పేరుతో రూ.120కోట్లు కాజేసిందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే 16,400 పోస్టులకు మెగా డీఎస్సీని విడుదల చేయడంతోపాటు స్పోర్ట్స్ కోటా కింద 3శాతం అమలు చేస్తూ క్రీడాకారులకు 450కి పైగా ఉద్యోగాలు కల్పించనున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాజధాని అమరావతిలో వెయ్యి ఎకరాల్లో త్వరలోనే స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, దానికి సంబంధించి మంత్రి నారాయణ కసరత్తు చేస్తున్నారన్నారు. టీటీడీ నిధుల దుర్వినియోగంపై ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలు అర్ధరహితమని, వైసీపీ నేతల్లా కరపత్రాల పేరుతో శ్రీ వేంకటేశ్వరుని నిధులను కాజేయలేదని హెచ్చరించారు. క్రీడల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, క్రీడాకారులకు ముందస్తుగానే ఆర్థిక ప్రోత్సాహకాలు, రవాణా భత్యాలు అందజేస్తున్నామన్నారు.

**కూటమితో క్రీడలకు పూర్వవైభవం..**

కూటమి ప్రభుత్వంతో క్రీడలకు పూర్వవైభవం చేకూరుతోందని, తిరుపతి వేదికగా క్రీడాసదుపాయాలను నెలకోల్పడం సంతోషదాయకమని ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు వివరించారు. ముఖ్యంగా రాయలసీమ పట్టుకొమ్మ తిరుపతిలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్న క్రీడాశాఖామంత్రి, శాప్ ఛైర్మన్ల కృషి విశేషమన్నారు. ఇటీవల స్పోర్ట్స్ రిజర్వేషన్ 3 శాతాన్ని అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేయడంపట్ల క్రీడాకారులందరూ సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌ల సారథ్యంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.

**సమర్థవంతంగా క్రీడల అభివృద్ధి..**

తిరుపతిలో సమర్థవంతంగా క్రీడలను అభివృద్ధి చేయంతోపాటు క్రీడాహబ్‌గా తీర్చిదిద్దేందుకు సాయశక్తులా కృషి చేస్తున్నామని శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రతినబూనారు. 2002లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్ గచ్చిబౌలిలో ఒలింపిక్‌స్థాయి ప్రమాణాలతో సీఎం చంద్రబాబు ఆనాడే క్రీడాసౌకర్యాలు కల్పించారన్నారు. దాని ఫలితంగానే ఈనాడు అనేకమంది క్రీడాకారులు అంతర్జాతీయంగా రాణించి అకాడమీలను సైతం స్థాపించారన్నారు. ఆనాడే ప్రతీ నియోజకవర్గానికి క్రీడావికాస కేంద్రాలు ఉండాలని నిర్ణయించి నిర్మాణాలు చేపట్టారన్నారు. అకాడమీలను సైతం నెలకొల్పి ఏపీ క్రీడాకారులు అంతర్జాతీయస్థాయిలో రాణించేందుకు కృషి చేశారన్నారు. అప్పట్లోనే టీటీడీ సహకారంతో తిరుపతిలోని శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సులో అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. తిరుపతిలో ఏడు యూనివర్సిటీల నుంచి క్రీడాకారులు రాణిస్తున్నారని, వారికి ప్రయోజనకరంగా అత్యుత్తమ క్రీడాసదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఆధునీకరించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో క్రీడలకు గ్రహణం పట్టిందని, క్రీడానిధులను సైతం దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. క్రీడాప్రోత్సాహకాలను భారీగా పెంచిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదైతే అందులో క్రీడాశాఖామంత్రి కృషి కీలకమన్నారు. తిరుపతినుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అలాగే గొల్లవానిగుంటలోని 34 ఎకరాల్లో క్రీడాభివృద్ధి పనులపై దృష్టి సారిస్తున్నామన్నారు.

**క్రీడాకారుల అభివృద్ధికి పెద్దపీట..**

క్రీడాకారుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, దానిలో భాగంగానే అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడాసదుపాయాలను కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ వివరించారు. తిరుపతిలో ఇప్పటివరకూ రూ.6కోట్లతో క్రీడాభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రెండు నెలల క్రితమే స్మార్ట్ సిటీ నిధులతో మల్టీపర్పస్ ఇంటిగ్రేటెడ్ ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించామన్నారు. 800 మందికి పైగా క్రీడాకారులకు శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉపయోగపడుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్న పికిల్‌బాల్ క్రీడను రాష్ట్రంలోనే తొలిసారిగా తిరుపతిలో ఏర్పాటు చేశామన్నారు. అతిత్వరలోనే గొల్లవానిగుంటలో క్రికెట్ స్టేడియాన్ని ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకొస్తామని వెల్లడించారు.

**టీటీడీ కృషి చేస్తుంది..**

సమాజానికి ఉపయోగపడే ప్రతీ అంశంలోనూ టీటీడీ సహకరిస్తుందని, శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సుకు టీటీడీ రూ.కోటి నిధులను కేటాయించడమే దీనికి ఉదాహరణని తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు పనబాల లక్ష్మి అన్నారు. యువనాయకుడిగా ఎదుగుతున్న రవినాయుడు శాప్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాక తిరుపతి క్రీడారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. పట్టుదలతో టీటీడీ నుంచి శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి రూ.కోటి నిధులను కేటాయించుకున్నారన్నారు. అనంతరం వారి చేతుల మీదుగా పలువురు క్రీడాకారులకు క్రీడాసామగ్రిని అందజేశారు. కార్యక్రమానికి ముందు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ముఖ్యఅతిధులకు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతించగా వేదమంత్రోచ్ఛరణల మధ్య అభివృద్ధి పనులను ప్రారంభించారు.

**ఆర్వో ప్లాంట్ వితరణ..**

స్పోర్ట్స్ కాంప్లెక్స్ అత్యాధునికరణ పనుల ప్రారంభోత్సవంలో భాగంగా శాప్ ఛైర్మన్ పిలుపు మేరకు తిరుపతిలోని ఎడిఫై విద్యాసంస్థల అధినేత పెనుమాడు ప్రణీత్ క్రీడాకారులకు తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చారు. ఈ సందర్భంగా రూ.2లక్షలతో క్రీడాకారులకు రక్షిత తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును మంత్రి రాంప్రసాద్ రెడ్డి, తదితరులు ప్రారంభించారు.

**ముందుకొచ్చిన దాతలు..**

కార్యక్రమంలో భాగంగా గుంటూరుకు చెందిన హాట్రిక్ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యజమాని ఆయన సోదరులు శ్రీరామ్ క్రీడాకారుల ప్రయోజనార్థం రూ.2లక్షలతో సమకూర్చిన క్రీడాసామగ్రిని ప్రజాప్రతినిధుల చేతులు మీదుగా అందజేశారు. అలాగే తిరుపతి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యలమంచిలి ప్రవీణ్ ఆయన సొంత నిధులతో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన మేజర్ ధ్యాన్‌చంద్ విగ్రహాన్ని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చేతులు మీదుగా ఆవిష్కరించారు.

కార్యక్రమంలో తిరుపతి మాజీ శాసనసభ్యురాలు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి సుగుణమ్మ, తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు జి.నర్సింహా యాదవ్, తిరుపతి డిప్యూటీ మేయర్లు ఆర్‌సి మునికృష్ణ, ముద్ర నారాయణ, తిరుపతి టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, ఏపీయుఎఫ్‌డీసీ డైరెక్టర్ వూకా విజయ్‌కుమార్, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, జేబీ శ్రీనివాస్, బుల్లెట్ రమణ, దంపూరి భాస్కర్, ప్రణీత్ పెనుమాడు, పులిగోరు మురళీకృష్ణారెడ్డి, గుణశేఖర్ రాయల్, బీజేపీ నాయకులు వరప్రసాద్, టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు హేమంత్ రాయల్, తెలుగుయువత నాయకులు తోట వాసుదేవ, రంజిత్ నాయుడు, గోపీ, లోకేష్ రాయల్, మధుసూదన్, కార్పొరేటర్లు, కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





# టెన్త్‌లో బీసీ గురుకుల విద్యార్థుల ప్రభంజనం

అమరావతి (చైతన్యరథం): పదోతరగతి ఫలితాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే (ఎం జేపీ) బీసీ గురుకుల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణతతో టాప్ లేపారు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్షల్లోనూ ఎంజేపీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించిన విషయం తెలి సిందే. ఎంజేపీ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి ఉత్తీర్ణత కంటే అధికంగా ఎంజేపీ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉండడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఫలితాలను బుధవారం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేయగా 81.14 శాతం మేర ఉత్తీర్ణత నమోదైంది. ఈ ఫలితాల్లో బీసీ వెల్ఫేర్‌కు చెందిన ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణతతో సత్తా చాటారు. రాష్ట్రవ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థు లు టెన్త్ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 95 శాతం మంది పాసయ్యారు. పదో తర గతి పరీక్షలకు ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్‌కు చెందిన 11,819 పాఠశాలలకు చెందిన 6,14,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 102 ఎంజేపీ స్కూళ్లకు చెందిన 5,788 మంది విద్యార్థులకు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. వారిలో 95 శాతం మంది పదో తరగతి పరీక్షల్లో పాసయ్యారు. 29 ఎంజేపీ స్కూళ్లలో వంద శాతం మేర ఉత్తీర్ణత సాధించడం విశేషం. అదే సమయంలో ఎంజేపీ స్కూళ్లలో జీరో ఉత్తీర్ణత శాతం నమోదు కాకపోవడం మరో విశేషం.

- **95 శాతం ఉత్తీర్ణతతో సంచలనం**
- **29 స్కూళ్లలో 100 శాతం ఫలితాలు**
- **ప్రభుత్వ పాఠశాలల్లో ఎంజేపీదే పైచేయి**
- **రాష్ట్రస్థాయి ఫలితాల కన్నా అధికం**
- **ఇటీవల ఇంటర్ ఫలితాల్లోనూ అదే జోరు**
- **ఫలితాలపై బీసీ సంక్షేమ మంత్రి సవిత హర్షం**
- **ఈ విజయం సీఎం చంద్రబాబుదేనని వెల్లడి**



**రాష్ట్ర సగటు ఫలితాలు కంటే అధికం**

టెన్త్ ఫలితాల్లో ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. రాష్ట్రస్థాయి సగటు ఫలితాలు పరిశీలిస్తే 81.14 శాతంగా నమోదైంది. ఎంజేపీ స్కూళ్ల విద్యార్థులు 95 శాతం మేర ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ఫలితాల్లోనూ ఎంజేపీ కళాశాలలు అత్యు త్తమ ఫలితాలు సాధించిన విషయం విదితమే. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఎంజేపీ కళాశాలలు 92.40 శాతం మేర ఫలితాలు సాధించాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 83 శాతం మేర ఉత్తీర్ణత సాధించగా ఎంజేపీ కళాశాల విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం.

**ఎంజేపీ బీసీ విద్యార్థులదే పైచేయి**

ప్రభుత్వ పరిధిలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలల ఫలితాలు పరిశీలిస్తే.. ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లతో సమానంగా ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించాయి. ఏపీ మోడల్ స్కూళ్లు 84 శాతం, సోషల్ వెల్ఫేర్ స్కూళ్లు 89.5 శాతం, ట్రైబల్ వెల్ఫేర్ 67.6 శాతం, కేజీబీవీ పాఠశాలలు 83 శాతం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 71.9 శాతం, ఎయిడెడ్ స్కూళ్లు 73.3 శాతం, మున్సిపల్ పాఠశాలలు 69.3 శాతం, ప్రభుత్వ పాఠశాలలు 62.7 శాతం మాత్రమే ఫలితాలు సాధించాయి. ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు 95 శాతం మేర ఫలితాలు సాధించాయి. వాటితో సమానంగా ఎంజేపీ స్కూళ్లు కూడా 95 శాతం మేర ఫలితాలు సాధించడం విశేషం.

**ఈ విజయం సీఎం చంద్రబాబుదే: మంత్రి సవిత**

టెన్త్ ఫలితాల్లో ఎంజేపీ బీసీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ఎంజేపీ బీసీ స్కూళ్లు ఫలితాలు సాధించాయన్నారు. 29 స్కూళ్లలో వంద శాతం ఫలితాలు రావడంపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం బీసీ విద్యార్థుల విద్యకు ఎంతో ప్రాధా న్యమిస్తోందని, సీఎం చంద్రబాబు ఆశయాలు నెరవేర్చేలా అత్యుత్తమ ఫలితాలు రాబ ట్టినందుకు విద్యార్థులను అభినందించారు. ఇందుకు కృషిచేసిన ఉపాధ్యాయులు, ఉపా ధ్యాయేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు. అధికారంలోకి రాగానే డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీల బకాయిల చెల్లించామన్నారు. హాస్టళ్ల మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనకు నిధుల మంజూరు చేసినట్లు చెప్పారు. ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటర్లతో పాటు విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. హాస్టళ్లకు నిరంతరం విద్యుత్ సరఫరా అయ్యేలా ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యా ర్థులకు అన్ని సబ్జెక్టుల్లోనూ పట్టు సాధించేలా ఉపాధ్యాయులతో నిరంతర పర్యవేక్షణతో పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించామన్నారు. ఈ విజయానికి కారణం ముమ్మాటికీ సీఎం చంద్రబాబుదేనని స్పష్టం చేశారు.

## సీహెచ్‌వోలు ఆందోళనలు విరమించుకోవాలి

- **దేశంలోనే వారికి రాష్ట్రంలో అత్యధిక వేతనాలు**
- **వైద్యసేవలకు విఘాతం కల్పించడం సరికాదు**
- **డిమాండ్ల పరిశీలనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ వీరపాండియన్**

అమరావతి (చైతన్యరథం): వేతనాల పెంపు, ప్రోత్సాహకాలు, ఇంక్రిమెంట్ల చెల్లిం పు వంటి కొన్ని విషయాలపై ఆందోళనా కార్యక్రమాలు చేపట్టిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు(సీహెచ్‌వోలు) తక్షణమే వాటిని విరమించుకోవాలని ఆరోగ్య, కుటుంబ సంక్షే మ శాఖ కమిషనర్ వీరపాండియన్ సూచించారు. సీహెచ్‌వోల డిమాండ్లపై ఇప్పటికే రెండుస్థాయిల్లో చర్చలు జరిగాయని, వివిధ తరగతుల ఉద్యోగస్తుల సర్వీసులకు సం బంధించి ప్రభుత్వ నియమ నిబంధనలు, ఆర్థిక వనరుల లభ్యతను దృష్టిలో పెట్టుకుని సీహెచ్‌వోల డిమాండ్ల పరిశీలనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్రంలో సీహెచ్‌వోలకు నెలకు రూ.25 వేల వేతనంతో పాటు పనితీరు ఆధారంగా మరో రూ.15 వేలు ప్రోత్సాహకంగా ప్రభుత్వం చెల్లిస్తోందని, ఈ విధంగా నెలకు కనిష్టంగా రూ.30 వేల నుంచి గరిష్టంగా రూ.40 వేల వరకు చెల్లిస్తున్నామని తెలిపారు. సీహెచ్‌వోలకు కర్నాటకలో వేతనం, ప్రోత్సాహకాలు కలిపి గరిష్టంగా నెలకు రూ.30 వేలు, తెలంగాణాలో రూ.29,900, కేరళలో రూ.21,500, తమిళనాడులో రూ.19,000 మాత్రమే చెల్లిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. పనితీరు ను మదింపు చేసేందుకు నిర్ధారించిన 11 ప్రమాణాల ప్రాతిపదికన వివిధ మొత్తాల్లో రాష్ట్రంలోని 10,032 సీహెచ్‌వోలకు నెలవారీ ప్రోత్సాహక వేతనం చెల్లిస్తున్నామని వివరించారు. 18 శాతం సీహెచ్‌వోలకు నెలకు ప్రోత్సాహక మొత్తంగా గరిష్టంగా ప్రతిపాదించిన రూ.15 వేలు చెల్లిస్తున్నామని, 75 శాతం మందికి నెలకు రూ.11,500, మిగిలిన 8 శాతం మందికి ప్రోత్సాహకం కింద నెలకు రూ.10,000 పైగానే చెల్లిస్తున్నామని వివరించారు. ఇది దేశంలోనే అత్యధికమని తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లలో పనిచేసే సీహెచ్‌వోలు ఆయా గ్రామాల్లోనే నివసి స్తూ ఉద్యోగ ఒప్పందం మేరకు పనిచేయాల్సి ఉంటుందని, సర్వీసు నిబంధనలు ఉల్లంఘించి గ్రామాల్లో వైద్యసేవలకు విఘాతం కల్పించడం సరికాదని తెలిపారు.

## పర్యాటకులపై ఉగ్ర దాడి అమానవీయం

**మంత్రి కందుల దుర్గేష్, కొలుసు నివాళి - మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి**

అమరావతి (చైతన్యరథం): జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి ఖండించారు. ఈ ఘటనలో రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతిచెందడంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్ర మూకలు విచక్షణారహితంగా కాల్పులు జరిపిన ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పో యిన విశాఖకు చెందిన జె.ఎస్.చంద్రమౌళి, కావలికి చెందిన మధుసూదన్ కుటుంబా లకు మంత్రి దుర్గేష్ ప్రగాఢ సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలు కోవాలని ప్రార్థించారు. పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిని మంత్రి కొలుసు పార్థసారథి హేయమైన, అనాగరిక చర్యగా అభివర్ణించారు. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సాను భూతిని తెలియజేస్తూ గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నామన్నారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన హంతకులు, వారి వెనకున్న వారిని న్యాయస్థానం ముందుకు తీసు కురావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా, జమ్మూకాశ్మీర్ ప్రజలకు సంఘీభావంగా భారత్ ఐక్యంగా నిలుస్తుందన్నారు.






## హెచ్ఐవీపై పోరు మరింత ఉధృతం

- **సీఎస్ చైర్మన్‌గా 18 మందితో స్టేట్ కౌన్సిల్ ఏర్పాటు**
- **వైద్య, ఆరోగ్య శాఖ ప్రతిపాదనకు సీఎం ఆమోదం**
- **వ్యాధి నియంత్రణకు నిరంతరం కార్యక్రమాలు**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఎయిడ్స్ వ్యాధిని కట్టడి చేసేందుకు మరింత ముమ్మరంగా పోరు కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ దిశగా ఎయిడ్స్ నియంత్రణకు సంస్థాగత యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేస్తూ ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా 18 మంది సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి మం డలి ఏర్పాటుకు నిర్ణయించింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతిపా దనను ముఖ్యమంత్రి ఆమోదించారు. హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి కొత్తగా ఏర్పాటు చేసిన ఏపీ కౌన్సిల్ (ఏపీఎస్‌సీ) అవసరాల మేరకు విధాన నిర్ణయాలు తీసుకోవడం, క్రమం తప్పకుండా కార్యక్రమాల అమలును పర్యవే క్షించడంతో పాటు ఫలితాలను అంచనా వేయడం ద్వారా హెచ్ఐవీ నియంత్రణ కార్యక్ర మాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తుంది. వనరుల సమీకరణ, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా కార్యక్రమాల పటిష్ట అమలు బాధ్యతను ఈ మండలికి ప్రభుత్వం అప్పగించింది. హెచ్ఐవీ లక్షణాలున్న వారిని(పీహెచ్ఎల్ఐవీ) హై రిస్క్(ఎంఎఆర్‌పీ) ఉన్న వారిని గుర్తించడం, హెచ్ఐవీ బారినపడిన పిల్లలను(కాబా) 100 శాతం మేరకు నమోదు చేయడంతో పాటు వారికి సరైన చికిత్స అందించడం దాని లక్ష్యం. విస్తృత స్థాయిలో విశేషాధికారాలతో ఏర్పాటు కానున్న ఈ మండలి క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ హెచ్ఐవీ నియంత్రణపై దృష్టిసారిస్తుంది. 18 మంది సభ్యులున్న మండలి లో ఆరోగ్యం, పాఠశాల విద్య, ఉన్నత విద్య, మహిళా శిశు అభివృద్ధి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి, యువజన వ్యవహారాలు, పర్యాట కం, వ్యవసాయం, రవాణా, రోడ్లు భవనాలు తదితర ముఖ్యమైన మంత్రిత్వ శాఖలు/ విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు/ప్రధాన కార్యదర్శులు/ కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. హెచ్ఐవీ వ్యతిరేకంగా కొనసాగించే పోరాటంలో అన్ని వర్గాలకూ భాగస్వా మ్యాన్ని కల్పించేందుకు వీలుగా పీఎల్‌హెచ్ఐవీ, ఎంఎఆర్‌పీ, కాబా వంటి బాధిత ప్రజల ప్రతినిధులు, పౌర సమాజ సంస్థలు, ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు దీనిలో సభ్యులు గా ఉంటారు. ఏపీ శాక్స్ (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి) ప్రాజెక్ట్ డైరెక్టర్ కొత్త హై పవర్ కౌన్సిల్ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. వివిధ ప్రభుత్వ శాఖలకు అందుబాటులో ఉన్న ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాలు వినియోగం చుకుంటూ హెచ్ఐవీ నియంత్రణకు ఈ మండలి పనిచేస్తుందని మంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి ఆమోదం కోసం పంపిన దస్త్రంలో వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు.



# తీవ్రంగా కలచివేసింది

**- పహల్గాం ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ వ్యాఖ్య**



అమరావతి (చైతన్య రథం): పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ జనసేన పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడురోజులు సంతాప దినాలు పాటించనున్నట్లు తెలిపారు. "పహల్గాంలో జరిగిన దారుణమైన దాడి తీవ్రంగా కలచివేస్తోంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజులపాటు సంతాప దినాలను పాటిస్తుంది. మా పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో దృఢంగా ఉందాం. మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుంది. ఇలాంటి దారుణాలు మరోసారి జరగకుండా చూడాలి. మన సాయుధ దళాలపై నాకు పూర్తి నమ్మకం ఉంది. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం.. కలిసి కట్టుగా ఉందాం" అని పవన్ పోస్ట్ చేశారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను అవనతం చేశారు.

## ఉగ్ర దాడి హేయమైన చర్య

**- మంత్రి వాసంశెట్టి సుభాష్**



రామచంద్రపురం/అమరావతి(చైతన్యరథం): జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా బైసరన్, పహల్గామ్‌లో విహరిస్తున్న పర్యాటకులు, స్థానికులపై మంగళవారం ఉగ్రవాదుల దాడి అత్యంత హేయమైన చర్య అని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఖండించారు. ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు విదేశీయులతో పాటు 28 మంది అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఉగ్రదాడి అనాగరిక చర్యగా పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాగరిక సమాజంలో ఇటువంటి హింసకు స్థానం లేదన్నారు. అత్యంత హేయమైన దాడికి పాల్పడిన నర హంతకులను న్యాయస్థానం ముందుకు తీసుకురావాలన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జమ్మూకాశ్మీర్ ప్రజలకు సంఘీభావంగా భారత్ ఎల్లప్పుడూ ఐక్యంగా నిలుస్తుందన్నారు.

**పీఎస్ఆర్ ఆంజనేయులుకు**

## మే 7వరకు రిమాండ్



విజయవాడ (చైతన్య రథం): ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులుకు విజయవాడలోని కోర్టు రిమాండ్ విధించింది. ముంబయి నటి కాదంబరి జెత్వానీ కేసులో మంగళవారం పీఎస్ఆర్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. బుధవారం ఉదయం విజయవాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం మూడో ఏసీజేఎం కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. మే 7వరకు కోర్టు ఆయనకు రిమాండ్ విధించింది. దీంతో పీఎస్ఆర్ ఆంజనేయులను విజయవాడలోని జిల్లా జైలుకు తరలించారు.

**రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు**

ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులుకు విజయవాడలోని కోర్టు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. అయితే, రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పీఎస్ఆర్ ఆదేశాలతో ఫోర్జరీ డాక్యుమెంట్లతో నకిలీ ఆధారాలు సృష్టించారని తేలింది. పీఎస్ఆర్ ఆంజనేయులే కేసు నమోదు చేయాలని కాంతిరాణా, విశాల్ గున్నికి చెప్పినట్లు రిపోర్టులో పేర్కొన్నారు. "పీఎస్ఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. అలాంటి అధికారి సాక్ష్యాలు తారుమారు చేసే, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉంది. మహిళపై అక్రమ కేసు నమోదుకు అధికారులను ప్రభావితం చేశారు. కిందిస్థాయి అధికారులకు తప్పుడు దిశానిర్దేశం చేశారు" అని రిపోర్టులో పేర్కొన్నారు.

## ఏపీ భవన్‌లో ఎమర్జెన్సీ డెస్క్




ఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో ఏపీ భవన్‌లో ఎమర్జెన్సీ డెస్క్ ఏర్పాటు చేశారు. జమ్మూకశ్మీర్‌కు వెళ్లిన తెలుగు ప్రజల సహాయార్థం దీన్ని ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. ఏపీ భవన్‌లో 9818395787 (వి సురేశ్ బాబు) నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

# పర్యాటకులపై ఉగ్ర దాడి పిరికిపంద చర్య

**వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు - మృతులకు నివాళులర్పిస్తూ క్యాండిల్ ర్యాలీ**




అమరావతి (చైతన్యరథం): జమ్మూకాశ్మీర్‌లో ఉగ్ర దాడిని ఖండిస్తూ మృతుల కుటుంబాలకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సానుభూతి తెలిపా రు. అమాయక పర్యాటకులపై దాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఈ దాడిలో ఏపీకి చెందిన ఇద్దరు పర్యాటకులు మృతిచెందడం బాధాకరమని పేర్కొన్నారు. శ్రీకా కుళం నగరంలోని చంద్రమౌళి అనే వ్యక్తి చనిపోవడం జరిగిందని, వారి కుటుం బానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేసే దిశగా కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. శ్రీకాకుళం నగరంలోని నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో మంత్రితో పాటు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఎస్పీ మహేశ్వ ర్‌రెడ్డి, టైటాన్ పాల్గొన్నారు.

## హజ్ యాత్రికుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు

- **హజ్ ఇన్‌స్పెక్టర్లకు ఆన్‌లైన్‌లో సీపీఆర్‌పై శిక్షణ**
- **యాత్ర విజయవంతం కోసం ప్రత్యేక పర్యవేక్షణ**
- **న్యాయ, మైనార్టీ సంక్షేమ మంత్రి ఫరూక్**



అమరావతి(చైతన్యరథం): హజ్ యాత్ర విజయవంతం కోసం ప్రత్యేక ప్రణాళికా చర్యలు చేపట్టినట్లు న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఫరూక్ వెల్లడించారు. బుధవా రం ఏపీ నుంచి వెళ్లే హజ్ యాత్రికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అంది స్తూ హజ్‌యాత్ర విజయవంతంగా ముగిసేలా పర్యవేక్షించే హజ్ ఇన్‌స్పెక్టర్లకు అత్యవసర పరిస్థితుల్లో ఆరోగ్యపరమైన ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వారికి ప్రాణహాని కలగకుండా సీపీఆర్ (కార్డియో పల్మనరి రిససిటేషన్)పై ఆన్‌లైన్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ (ఏహెచ్‌ఏ) ద్వారా శిక్షణ పొంది ధృవీకరించబడిన బీఎల్ఎస్ (బేసిక్ లైఫ్ సపోర్ట్), ఏసీఎల్ఎస్ (అడ్వాన్స్‌డ్ కార్డియాక్ లైఫ్ సపోర్ట్) వంటి వివిధ కోర్సులకు గ్లోబల్ క్లినికల్ ఇన్‌స్ట్రక్టర్ సయ్యద్ జావేద్ అష్రఫ్ సీపీఆర్‌పై విశ దీకరించారు. మంత్రి ఫరూక్, ఏపీ ప్రయాణికులకు సహకారం అందించే 12 మంది రాష్ట్ర హజ్ ఇన్‌స్పెక్టర్లు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, రాష్ట్ర హజ్ కమిటీ, సిబ్బంది ఆన్‌లైన్ శిక్షణకు హాజరయ్యారు. హజ్ యాత్రలో ఉష్ణోగ్రతల హెచ్చు కారణంగా వాతావరణంలో విపరీతమైన మార్పుల కారణంగా ఇక్కడి నుంచి వెళ్లే హజ్ యాత్రికుల్లో కొందరికి ఆరో గ్యపరమైన చిక్కులు ఎదురవుతాయని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. అందువల్లే శిక్షణ ఇప్పించడం జరిగిందని మంత్రి వెల్లడించారు. సయ్యద్ జావేద్ అష్రఫ్ మాట్లాడుతూ శిక్షణ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉష్ణోగ్రతల హెచ్చు నేపథ్యంలో వేడి తరంగాల నుంచి యాత్రికులకు రక్షణ చర్యలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. యాత్రికులు విజయవంతంగా హజ్‌యాత్రను నిర్వహించేలా రాష్ట్ర హజ్ ఇన్‌స్పె క్టర్లు శిక్షణను ఆకలింపు చేసుకుని విధులు నిర్వహించాలని కోరారు.

# ఎస్సీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఉపాధి

- **లెదర్ పరిశ్రమలలో ఉపాధి కల్పనకు చర్యలు**
- **సీడాప్, నెడ్‌క్యాప్‌ల మధ్య అవగాహన ఒప్పందం**
- **సీడాప్ చైర్మన్ గునపాటి, లిడ్‌క్యాప్ చైర్మన్ మాణిక్యాలరావు**




విజయవాడ (చైతన్యరథం): చర్మకారులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంలో ఉచిత శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సీడాప్, లిడ్ క్యాప్‌ల మధ్య ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని ఏపీ ఉపాధి కల్పన, వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ (సీడాప్) చైర్మన్ దీపక్‌రెడ్డి, లిడ్‌క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు తెలిపారు. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లోని సీడాప్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా దీపక్‌రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ నిరుద్యోగ యువతకు, మహిళలకు నైపుణ్యాభివృద్ధిలో ఉచితంగా శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు కల్పిస్తా మన్నారు. అందులో భాగంగానే లిడ్‌క్యాప్ ద్వారా యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలి పారు. శిక్షణలో వారికి ఉచితంగా భోజనం, వసతి కల్పించి అనంతరం ఉపాధి అవకా శాలు కల్పిస్తామన్నారు. 46 ఏజెన్సీలతో ఒప్పందం చేసుకున్నామని, 92 సెంటర్స్‌లో శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. దీనికి సంబంధించిన వివరాలు సీడాప్ వెబ్‌సైట్‌లో పెట్టామన్నారు. అంతర్జాతీయంగా వాడే లెదర్ ఆంధ్రప్రదేశ్ నుంచి ఎగుమతి అవుతుం దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ ఆకాంక్షల మేరకు ఏపీ స్కిల్ క్యాపి టల్ ఆఫ్ ఇండియాగా తయారు కానుందన్నారు. లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ ఎస్సీ నిరుద్యోగ యువతకు శిక్షణ కోసం కోటి నిధులను సీడాప్‌కు కేటా యించామన్నారు. చర్మకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం జీవో 70 జారీ చేసిందన్నారు. పోలీస్ శాఖలో వాడే బెల్టులు, షూలు, ఆర్టీసీ కండక్టర్లు వారే లెదర్ బ్యాగులు వంటి లెదర్ వస్తువులు అన్ని ప్రభుత్వ శాఖలు లిడ్‌క్యాప్ వద్దనే కొనుగోలు చేయాల్సి ఉంటుందన్నారు. జీవో ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గిద్దలూరు, జి.కొండూరులలో తోళ్ల ఆధారిత తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ తోలు పరిశ్రమ ఉత్పత్తుల్లో మొదటి స్థానంలో ఉండేదని, కానీ గత ప్రభుత్వం నిర్వాకం వల్ల తమిళనాడు మొదటి స్థానంలోకి వెళ్లిందని వ్యాఖ్యానించారు.

# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

**రైతు కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే సిఎం చంద్రబాబు ఆశయం - రైతులకు 30 వ్యవసాయ ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



ఓడి చెరువు (చైతన్యరథం): ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. ఓడి చెరువు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ కార్యక్రమం లో మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు ఎమ్మెల్యే కలిసింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతు ల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన వ్యవసాయ సర్వీసులు పెండింగ్లో లేకుండా త్వరగా రైతులకు మంజూరు చేసేలా ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన 10 మాసాల్లోనే నియోజకవర్గానికి సుమారు 150 ట్రాన్స్ఫార్మర్లను రైతులకు అందజేశామని గుర్తు చేశారు. ఓడి చెరువు అమడుగురు నల్లమాడ మండలాలకు సంబంధించిన రైతులకు సుమారు 30 ట్రాన్స్ఫార్మర్లను ఈరోజు అందించినట్లు తెలిపారు రైతులు వ్యవసాయ కనెక్షన్ కు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ట్రాన్స్ఫార్మర్లు అందజేస్తామని తెలిపారు భవిష్యత్తులో మన నియోజకవర్గానికి అదనంగా మరో 200 ట్రాన్స్ఫార్మర్లు కావాలని ప్రభుత్వానికి ప్రతిభాగంలో పంపినట్లు తెలిపారు అవి కూడా త్వరలో మంజరూ అవుతాయని తెలిపారు రైతులకు కావలసిన వ్యవసాయ సర్వీసులు పరికరాలు సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులు అప్పుల పాలయ్యారని గుర్తు చేశారు. కనీసం రైతులకు ప్రభుత్వం నుంచి వ్యవసాయ పరికరాలు విద్యుత్ పరికరాలు కూడా అందించలేకపోయారని పేర్కొన్నారు. రైతులకు మేలు చేసే ప్రభుత్వాన్ని గుర్తుపెట్టుకోవాలని మాజీ మంత్రి సూచించారు. అనంతరం రైతులకు 30 ట్రాన్స్ఫార్మర్లను ఎమ్మెల్యే మాజీ మంత్రి చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం వేమారెడ్డి పల్లి, ఏం, కొత్తపల్లి , ఇనగలూరు పంచాయతీలోని



లే అవుట్ ఇంటి స్థలాల రెవెన్యూ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ,మాజీ మంత్రి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు ఏడీఏ ఓబులేసు ఏఈ చంద్రనాయక్ ,మండల కన్వీనర్లు జయచంద్ర గోపాల్ రెడ్డి శివశంకర్ మాజీ జెడ్పిటిసిలు పిట్టా ఓబుల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కాలె నాయక్ ,జయాన్న ,మహబూబ్ బాషా, ఓబుల్ రెడ్డి, నిజం , అంజినప్ప, జాకీర్ , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్లో ఉగ్రదాడికి నిరసనగా హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

జగ్గయ్య పేట (చైతన్యరథం): జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా, పెహల్గాం నగరంలోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 30 మందిని హతమార్చడాన్ని హిందూ సమాజం, భారతీయ పౌరులు తీవ్రంగా ఖండిస్తున్నారు.. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ నిరసనలలో భాగంగా జగ్గయ్యపేట నగరంలో బుధవారం రాత్రి ఎన్టీఆర్ సర్కిల్ నందు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ తాతయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, శ్రీరామ్ చినబాబు, హిందూ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు పిన్న వెంగళరావు జగ్గయ్యపేట నగర అధ్యక్షులు శ్రీ సంక భాస్కర్ కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి షేక్ సయ్యద్ అన్వర్, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నపాగ ప్రపుల్ల శ్రీకాంత్, కౌన్సిలర్లు, పలు హిందూ సంఘాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అంకెం సురేష్ జన్మదిన వేడుకలు



మైలవరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగం తెలుగు రైతు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ నాయకులు అంకెం సురేష్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన జి.కొండూరు లోని సురేష్ ఇంటి వద్ద మండలంలోని పలు గ్రామాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గుర్రాజుపాలెం, చెవుటూరు, కట్టుబడిపాలెం, గడ్డమణుగు, చెర్వ్వా మాధవరం, మునగపాడు, వెల్లటూరు, విద్యానగర్, పినపాక, జి.కొండూరు గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంకెం సురేష్ చేత కేక్ కట్ చెయ్యించి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ను స్థానికులకు పంచిపెట్టారు.

## ధనుంజయ కుటుంబానికి అండగా ఉంటాం

**- పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్**

- **టిడిపి మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ నాయుడు భౌతికకాయానికి నివాలర్పించిన పూతలపట్టు ఎమ్మెల్యే**
- **టిడిపి జెండా కప్పి స్వయంగా పాడే మోసిన ఎమ్మెల్యే**
- **టిడిపి ఒక మంచి నాయకుడిని కోల్పోవడం భాధాకరం**

పూతలపట్టు (చైతన్యరథం): రోడ్డు ప్రమాదంలో టీడీపీ మాజీ వైస్ ఎంపిపి ధనుంజయ నాయుడు మృతి పట్ల పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మురళీమోహన్, చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సిఆర్.రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు ఐరాల మండలం, నాంపల్లె గ్రామానికి చేరుకుని ధనుంజయ నాయుడు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. భాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు. అనంతరం ధనుంజయ భౌతికకాయానికి తెలుగుదేశం పార్టీ జెండా కప్పి పార్టీ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను గుర్తు చేసుకున్నారు. అనంతరం ధనుంజయ నాయుడు అంతిమ యాత్రలో పాల్గోన్న స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్ స్వయంగా పాడేను మోసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ.. టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ నాయుడు మృతి పార్టీకి తీరని లోటని,



ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రాజకీయ జీవితంలో తెలుగుదేశం పార్టీ పట్ల ఆయన చూపిన అంకితభావం, ప్రజా సేవలు చిరస్మరణీయం" అని అన్నారు. ధనుంజయ కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే మురళీమోహన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియూసీ కార్యదర్శి యువరాజుల నాయుడు, ఐరాల మండల టిడిపి అధ్యక్షులు గిరిధర్ బాబు, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## అన్న క్యాంటీన్ల వద్ద పరిశుభ్రత పాటించండి

**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



కర్నూలు (చైతన్యరథం): నగరంలోని అన్న క్యాంటీన్ల వద్ద అపరిశుభ్ర వాతావరణం ఉండరాదని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన పాత బస్టాండ్లోని అన్న క్యాంటీన్ను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అన్న క్యాంటీన్లలో తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మెనూ ప్రకారం ప్రకారం భోజనం అందించాలని, అన్న క్యాంటీన్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించామని పేర్కొన్నారు. అంతకన్నా ముందు ఆయన ఛత్రీబాగ్, పాతబస్తీ, ఎన్ఆర్ పేట, తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

గుంటూరు, (చైతన్యరథం) : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులు జరిగే సమయంలో దశల వారీగా క్వాలిటి కంట్రోల్ సిబ్బంది, ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ ఆదేశించారు. బుధవారం కమిషనర్ పాత గుంటూరు, మారుతి నగర్, బాలాజీ నగర్ ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి పనులను తనిఖీ చేసి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల స్థానిక సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పన కోసం చేపట్టే అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, అభివృద్ధి పనులు జరిగే సమయంలో దశల వారీగా క్వాలిటి కంట్రోల్ సిబ్బంది రికార్డ్ చేయాలన్నారు. ఎమినిటి కార్యదర్శులు క్షేత్ర స్థాయిలో పనులను ప్రతి రోజు పరిశీలించాలని, నిర్మాణాలలో నాణ్యతా లోపం గుర్తిస్తే తక్షణం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలని తెలిపారు.

# సీఎం చంద్రబాబు నిర్దేశించిన లక్ష్య సాధనే ధ్యేయం

### నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కృష్ణవరంలో పోలవరం ఎడమ కాలువ పీకేజీ 3 పనుల పరిశీలన

కిర్లంపూడి, (చైతన్యరథం): కిర్లంపూడి మండలం కృష్ణవరం గ్రామంలో జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పికేజీ 3 పనులను బుధవారం సాయంత్రం జగ్గంపేట శాసనసభ్యుడు, జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడుతో కలిసి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. అనంతరం పనులు జరుగుతున్న తీరును ఇంజనీర్లు ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఉదయం నుంచి ఏలేరు ఎడమ కాలవ పనులు పరిశీలిస్తున్నామన్నారు. ఆరోజు ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక టార్గెట్ పెట్టారని 2025 జూన్ నాటికి పోలవరం ఎడవకాల ద్వారా రైతులకు నీళ్లు అందించాలని సంకల్పంతో పనులు వేగవంతం చేశామన్నారు. అందులో భాగంగా ఈ రోజు ఇక్కడ కి రావడం జరిగిందన్నారు. సీనియర్ నాయకులు సీనియర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తాళ్లూరు లిఫ్ట్ ద్వారా రైతులకు నీరు అందించేందుకు సిమెంట్ పైపులను ఉపయోగించే వారిని ఆ పైపులు పూర్తిగా పాడవడంతో 31 వేల ఎకరాల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అనేకసార్లు విన్నవించుకున్నారని వాటిని కూడా తొందర్లో పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) పుష్కర చైర్మన్ అడబాల భాస్కరరావు సూరంపాలెం ప్రాజెక్టు చైర్మన్ ఉంగరాల రాము, ఏలేరు ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఉటా నాని బాబు అడపా భరత్, బో దిరెడ్ల సుబ్బారావు,జగ్గంపేట డిసి నీలం శ్రీను, కాట్రావులపల్లి డిసి కంటే రామారావు, అడబాల వెంకటేశ్వరరావు,మంగ రౌతు రాము, జాస్తి వసంత్, అడబాల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.





# ఏపీ విద్యారంగంలో నూతన ఒరవడి

రాజమండ్రి, (చైతన్యరథం): విద్య రంగాన్ని నూతన విధానాలతో కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందని, విద్య వైద్యానికి పెద్దపీట వేస్తున్నామని రూరల్ శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మార్చి నెలలో వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపికై హోటల్ ఆపరేషన్ గ్రూప్ నందు రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించిన ఎన్.శ్రావణి సత్య మరియు రాష్ట్రస్థాయిలో వివిధ ర్యాంకులు సాధించిన 12 మంది విద్యార్థినిలను ఎమ్మెల్యే గోరంట్ల ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.వి.ఎల్ నరసింహం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలల కంటే దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు అధిక శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి విద్యాశాఖ మాత్యులు సారథ్యంలో అనేక నూతన విద్య సంస్కరణలు చేస్తూ విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్నారని తెలిపారు. ఈ కాలేజీ నందు అనేక సౌకర్యాలు మెరుగు పడాల్సి ఉన్నప్పటికీ కూడా 75% ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేసిన ప్రిన్సిపల్ మరియు టీచర్లకు అభినందనలు తెలిపారు. కాలేజీ అభివృద్ధి విషయమై క్లాస్ రూములు పెంచాలని మరిన్ని సౌకర్యాలు మెరుగుపరిచే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి విద్యా శాఖ మంత్రి వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, త్వరలోనే



అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే నెలలో తల్లికి వందనం పథకాన్ని అమలు చేయబోతున్నామని అన్నారు. స్టేట్ షైనింగ్ స్టార్ ఎన్.శ్రావణి సత్యకు ఎమ్మెల్యే గోరంట్ల 4000/- రూపాయలు ఆర్థిక ప్రోత్సాహాన్ని, కళాశాల తరపున 3000/- రూపాయలు ఆర్థిక ప్రోత్సాహాన్ని, బిక్కిన రవి కిషోర్ మంజువేని ఇద్దరు విద్యార్థులకు 6000/- రూపాయలు ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించారు. కాలేజీ తరపున కాలేజ్ టాపర్ సౌమ్య శాలిని కి 1500/- రూపాయలు, మరో టాపర్ ఎం యశస్విని కి 1500/- రూపాయలు చొప్పున నగదు ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి.విజయశ్రీ, ధవళేశ్వరం కళాశాల ప్రిన్సిపల్ జే.వి సుబ్రహ్మణ్యం, కళాశాల ఇంచార్జ్ పి.త్రినాధరాజు, బి.రామకృష్ణ, బి.వి ప్రసాద్, ఏ.కళ్యాణ్ కుమార్, కె.మౌనిక, ఎన్.అరుణ స్థానిక నాయకులు బురా దుర్గాంజనేయులు, గొందేసి హరినాథ్ రెడ్డి, కొప్పిశెట్టి చిన్ని, నరసింహమూర్తి, ఏ.లక్ష్మణరావు పాల్గొన్నారు.



# వేలంక పంచాయతీకి కొత్త ట్రాక్టర్ అందజేత

### కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ అధ్యక్షుడు

జగ్గంపేట, (చైతన్యరథం): స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా కూటమి ప్రభుత్వంగ్రామ పంచాయతీలకు ట్రాక్టర్ల మంజూరు చేసింది. అందులో భాగంగా కిర్లంపూడి మండలం వేలంక గ్రామపంచాయతీకి మంజూరైన నూతన ట్రాక్టర్ ను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా టాక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ గ్రామాల్లో సేకరించిన చెత్తను తరలించేందుకు గ్రామ పంచాయతీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు టాక్టర్లు మంజూరు చేస్తున్నారని ఈ ట్రాక్టర్ల ద్వారా గ్రామాల్లో సేకరించిన చెత్తను చెత్త సంపద కేంద్రాలకు తరలించనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకున్న విషయం తెలిసిందేనని ఇప్పటివరకు చిన్న వాహనాల్లో మాత్రమే సేకరిస్తూ వస్తున్నారు. ఇప్పుడు జనాభా అధికంగా ఉన్న గ్రామాలకు ట్రాక్టర్లు ఏర్పాటు చేయడం ద్వారా అవి శుభ్రంగా ఉండటంతోపాటు ఏరోజుకారోజు గ్రామంలోని చెత్తను తరలించేందుకు దోహదపడనున్నాయి. ప్రజారోగ్యం కోసం కుటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కూడా తీసుకోవడం జరిగిందని జ్యోతుల నవీన్ తెలియజేశారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న పవర్ టిల్లర్ ను లబ్ధిదారుడు చిట్నీడి వీరబాబు కు అందించిన జ్యోతుల నవీన్ ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ విశ్వనాథ్, వేలంక సర్పంచ్ రాయుడు బాబురావు, గండే చెల్లారావు, ఇంటి చెల్లబాబు, బేతాళ వీరబాబు, యర్రంశెట్టి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పల్లాల బాబురెడ్డికి నివాళులు

### ఇంటికి వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే శిరీష

రంపచోడవరం, (చైతన్యరథం): మండలం, పెద్ద కొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పల్లాల సోమిరెడ్డి కుమారుడు పల్లాల బాబురావు రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు బుధవారం రంపచోడవరం గౌరవ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్ వారి స్వగ్రామం పెద్ద కొండలోని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామర్శించారు. మరణించిన బాబురావు రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడబాల బాపిరాజు, పండా చెల్లన్న దొర, రవిబాబు, కె కొండబాబు, జొజ్జిరెడ్డి, గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఉచిత కోచింగ్‌తో ఫలితాలు సాధించండి

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్

జగ్గంపేట, (చైతన్యరథం): స్థానిక గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా జరిగింది. ముందుగా సరస్వతి దేవి, సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనతో ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ స్థాపించడానికి ముఖ్య కారణం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని మా తండ్రి జ్యోతుల నెహ్రూ, మా నాయకులు కార్యకర్తల సహకారంతో స్థాపించడం జరిగిందని అదేవిధంగా నియోజవర్గంలోని ఆడపిల్లలకు పెళ్ళికానుక 20 వేల రూపాయలు అందించడం జరుగుతుందని ఇప్పటికే 250 ఆడపిల్లల పెళ్లిళ్లకు అందించామని ఇంకా 130 మంది ఆడపిల్లల పెళ్లిళ్ల అప్లికేషన్లు రెడీగా ఉన్నావని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో మెగా డీఎస్సీలో ఎక్కువమంది ఉత్తీర్ణత సాధించాలని ఈ కార్యక్రమం తీసుకున్నమని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గతంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా టెట్ కోచింగ్ ఇప్పించామని అందులో 436 మంది కోచింగ్ తీసుకోగా 349 మంది క్వాలిఫై అయ్యారని ఇప్పుడు మళ్లీ మెగా డీఎస్సీ కోచింగ్ కు 193 మంది అప్లికేషన్ పెట్టుకున్నారని 349 మంది ఈ కోచింగ్ సెంటర్ కి హాజరై ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించాలని ఆయన కోరారు. ముఖ్యంగా మెగా డీఎస్సీ కోచింగ్ కు రాష్ట్రంలోనే బెస్ట్ పేకాలిటీ తీసుకురావడం జరుగుతుందని మీకు కావలసిన అన్ని వసతులతో పాటు భోజనం, టి ఏర్పాటు చేయడం జరుగుతుందని డీఎస్సీ కోచింగ్ కు జగ్గంపేట నియోజకవర్గం లోని అభ్యర్థులందరూ హాజరై ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే నెహ్రూ. విద్యార్థుల బంగారు భవితకు బాటలు వేయాలని ఉద్దేశంతో భూపతిపాలెం స్కూల్ ఒక రోల్ మోడల్ గా తీసుకుని ఆరుసార్లు స్కూల్‌కి వెళ్ళానని దానితో వంద శాతం టెన్త్ క్లాస్ లో పాస్ అయ్యారని అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గం ప్రభుత్వ పాఠశాలలన్నీ కూడా వచ్చే విద్యా సంవత్సరం నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కుంచె రాజా, జీనుమణి బాబు, అడబాల భాస్కరరావు, అడబాల వెంకటేశ్వరరావు, ఉంగరాల రాము, వీరం రెడ్డి కాశిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పాలచర్ల నాగేంద్ర చౌదరి, జంపన సీతారామచంద్ర వర్మ, బొల్లం రెడ్డి రామకృష్ణ, పైడిపాల సూరిబాబు, పాఠం శెట్టి మురళీకృష్ణ, గుడాల రాంబాబు, కుర్లచిన్న బాబు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ సభ్యులు, డీఎస్సీ కోచింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# అక్కడికక్కడే సమస్యల పరిష్కారం

## ఆదేశాలిచ్చిన సానా సతీష్ బాబు, కొప్పవరం కార్యాలయంలో ప్రజా దర్బార్



కొప్పవరం, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమం రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కొప్పవరం క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ప్రజలు, పార్టీ కార్యకర్తలు తమ తమ దరఖాస్తుతో వచ్చి దాదాపు 25 అర్జీలు సమర్పించారు. అందులో ఐదు (5) అర్జీలను అప్పటికప్పుడు పరిష్కరించారు. మిగిలిన అర్జీలకు త్వరలో సంబంధిత నాయకులు అధికారుల దృష్టిలో పెట్టి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేసారు ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు పేరాబత్తుల రాజశేఖరం, నులుకుర్తి వేంకటేశ్వరరావు, మేకా లక్ష్మణమూర్తి, చింతపల్లి అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి, ధ్యానబుద్ధ ప్రాజెక్టులకు మోక్షం

## ఏపీటీడీసీ బోర్డ్ఆఫ్ డైరెక్టర్స్ చర్చ
## చైర్మన్ నూకసాని బాలాజీ అధ్యక్షతన సమావేశం



విజయవాడ, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీటిడీసీ) 204వ బోర్డు సమావేశం విజయవాడ ఆటోనగర్ ప్రధాన కార్యాలయంలో ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అధ్యక్షతన బుధవార్ణ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సిబ్బంది బదిలీలు, పోస్టింగులు, విధుల పునర్విభజన గురించి చర్చించారు. లీజు, రెంట్లు చెల్లించని ఆపరేటర్లపై రెగ్యులర్రైజేషన్ చట్టం అమలు చేయడం గురించి చర్చించారు. బి. ఈశ్వరయ్యను ఏపీటిడీసీ సూపరింటెండింగ్ ఇంజనీర్గా నియమించాలని నిర్ణయించారు. ఏపీటిడీసీలో ఎంటర్ప్రైజ్ రిసోర్స్ ప్లానింగ్ అమలు చేయడంపై చర్చించారు. పీపీపీ ట్రాన్స్పోర్ట్, మార్కెటింగ్, అడ్మిన్ వంటి ఒప్పందాల ఫార్మాట్లను మెరుగుపరచాలని నిర్ణంచారు. ఇకపై డిప్యూటేషన్ సిబ్బందిని డివిఎంలుగా నియమించకూడదని నిర్ణయించారు.

పత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలకు ప్రతి వార్తకూ అధికారిక ఖండన (రీజోయిండర్) విడుదల చేయాలని నిర్ణయించారు. అవసరమైన మేరకు కొత్త బస్సులు, కార్ల కొనుగోలు చేయాలని నిర్ణయించారు. హోటళ్లలో డ్రైవర్ల కోసం డార్మిటరీలు లేదా బంకర్ బెడ్ల ఏర్పాటు చేస్తారు. ఏపీటిడీసీ నిర్వహిస్తున్న ప్రతి ప్రాపర్టీలో సిబ్బంది తగిన సంఖ్యలో నియమించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఏపీటిడీసీ ఆర్థిక పనితీరుపై థర్డ్ పార్టీ ఆడిట్ నిర్వహిస్తారు. హోటళ్ళు, రిసార్టుల పునర్నిర్మాణం చేపడతారు. బకాయిలు ఉన్న లీజు చెల్లింపులపై బ్యాంక్ గ్యారంటీలను రద్దు చేస్తారు. కొండపల్లి, ధ్యాన బుద్ధ ప్రాజెక్టులు చేపడతారు. 11వ పీఆర్సీ ప్రకారం ప్రయాణ భత్యం పెంచుతారు. ఖాళీ భూముల్లో టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి చేస్తారు. కార్పొరేషన్ ఆధీనంలోని భూముల మ్యూటేషన్, అలియనేషన్ ప్రక్రియ పూర్తయ్యిందా అనే అంశంపై సమీక్ష చేశారు. చెత్త వాహనాల తొలగిస్తారు.

కాంట్రాక్ట్, ఉద్యోగులకు గ్రాట్యూటీ అమలు (ఆంగన్వాడీ, డ్వాక్రా లాంటి స్కీమ్స్ లో ఇప్పటికే అమలవుతున్న దృష్ట్యా) హెచ్ఆర్ ాలసీ అమలు చేయడానికి సన్నాహాలు చేస్తారు. కాంట్రాక్ట్ ఏపీకాస్ ఉద్యోగుల రిటైర్మెంట్ ప్రయోజనాలపై నిర్ణయం తీసుకుంటారు. కోడ్ ట్రీ సంస్థ అభివృద్ధి చేసిన మాడ్యూల్స్ అమలు చేస్తారు. పేపర్ నోటిఫికేషన్ ద్వారా నియమితమైన కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఏవైనా ప్రత్యేక ప్రయోజనాలు ఇవ్వగలమా అనే అంశంపై చర్చ జరిగింది. ఏపీటిడీసీ అవసరాల కోసం ఒక ఫోటోగ్రాఫర్ను నియమిస్తారు. ఫ్రీటైమ్ హాస్పిటాలిటీ సేవల నుంచి వచ్చిన వినతిపత్రాల పరిశీలిస్తారు. ఏపీటిడీసీ నిర్వహించే ప్రాపర్టీలకు వచ్చిన ఆదాయంతో పోల్చి విశ్లేషణ చేస్తారు. టయోటా ఫార్చ్యూనర్ వాహనం కొనుగోలు చేస్తారు. శ్రీ యజ్ఞనారాయణ అగ్రి టూరిజం ప్రాజెక్ట్పై చర్చించారు. ఈ బోర్డు సమావేశంలో ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీతో పాటు డైరెక్టర్లు గంటా స్వరూపా దేవి, ఇందుకూరి సుబ్బలక్ష్మి, షేక్ ముంతాజ్, కిల్లు వెంకట రమేష్ నాయుడు, వాసిరెడ్డి రాంబాబు, కొడాలి వినోద్ కుమార్, పాకనాటి గౌతమ్ రాజ్ అధికారులు, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ఎండి కాటా ఆమ్రపాలి, ఈడీ పద్మావతి, ఈడీ శేషగిరిరావు, జిఎం ఫైనాన్స్ ఋషి బాబు తదితరులు పాల్గొన్నారు.



# రవాణా సౌకర్యాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి



ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని ఆర్టీసీ డిపోలో మరో రెండు నూతన బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం చూపిస్తున్న ప్రాధాన్యతను వివరించారు. కేవలం పదినెలల వ్యవధిలోనే ఈ డిపోకు 23 కొత్త బస్సులు కేటాయించారని తెలిపారు. తాజాగా ప్రారంభించిన ఎమ్మిగనూరు – ఆదోని – కర్నూలు, ఎమ్మిగనూరు – బెంగళూరు – ఎమ్మిగనూరు రూట్లతో పాటు, బళ్లారి, బెంగళూరు, కర్నూలు, అనంతపురం, హైదరాబాద్, విజయవాడకు కూడా కొత్త బస్సులు మంజూరయ్యాయని చెప్పారు. గత ప్రభుత్వం రవాణా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసినందున అప్పట్లో డిపో పరిస్థితిపై చర్చ కూడా జరగలేదని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీకి అవసరమైన మౌలిక సదుపాయాలు, వసతులను సమకూరుస్తూ వేగంగా అభివృద్ధి చేస్తోందని వివరించారు. తద్వారా, ఎమ్మిగనూరు, కోడుమూరు మార్గంలో రూ.6 కోట్ల అంచనాతో కొత్త రహదారి నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన జరగనున్నదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో రవాణా వ్యవస్థ నాశనం అయిందని గుర్తు చేస్తూ, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్, రవాణాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వాన్ని అభినందించారు. పల్లెల నుండి ఎమ్మిగనూరు టౌన్ వరకు విద్యార్థులకు సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించేందుకు బస్సుల సంఖ్య పెంపుతో పాటు టైమింగులను సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి పల్లెకు రవాణా సౌకర్యం అందించడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,

# వీరయ్య చౌదరి హంతకులను కఠినంగా శిక్షించాలి : డాక్టర్ నూకసాని బాలాజీ విన్నపం



ఒంగోలు, (చైతన్యరథం): నాగులప్పలపాడు మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరిపై దుండగులు కత్తులతో దాడి చేసి హత్య చేయడం అత్యంత దుర్మార్గపు చర్య అని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా నూకసాని బాలాజీ మాట్లాడుతూ ముప్పవరపు వీరయ్య చౌదరి అతి చిన్న వయసులోనే స్థానికంగా ఉండే ప్రజల కష్టాలను, వారి సమస్యలను పరిష్కరిస్తూ గ్రామంలో, మండలంలో, నియోజకవర్గంలో మంచి మనిషిగా, రాజకీయ నాయకుడిగా తెలుగుదేశం పార్టీలో గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. వీరయ్య చౌదరి అకాల మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని అన్నారు. వీరయ్య చౌదరి హత్య చేసిన దుండగులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలన్నారు. మరలా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. వీరయ్య చౌదరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభతిని తెలియజేశారు. వీరయ్య చౌదరి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు.

# విద్యార్థులకు గురువే వెలుగు

## ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్పష్టీకరణ

కలిగిరి, (చైతన్యరథం): కలిగిరి పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శిరోభూషణం భీమేశ్వర ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్




హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన కావించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు శిరోభూషణం భీమేశ్వర రావు ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాఠశాల నిర్వహణ సక్రమంగా ఉండేలా నైపుణ్యతతో నిర్వర్తించారని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన పదవీకాలంలో అనేకమంది విద్యార్థులను వారి జీవితాలను ఒక గమ్యాన్ని చూపించి వెలుగును పంచారన్నారు. ఉపాధ్యాయుడు అంటే ఇంటికి తండ్రి ఎలాంటి వారో పాఠశాలకు అలాంటి వారన్నారు. పదవీ విరమణ జీవితంలో ఒక భాగం అన్నారు. ఆయన విశ్రాంతి సమయంలో ఆయు ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం స్థానిక నాయకులు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# చంద్రబాబు పాలనలో అన్నదాతల ఆనందం

**- ఎన్నికల్లో చేసిన ప్రతి హామీ నెరవేరుస్తాం**
**- అతి త్వరలో విడవలూరులో మినీ స్టేడియం నిర్మాణం పూర్తి చేస్తా**
**- సమాజ సేవపై ఆసక్తి వున్న విద్యావంతులు సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయండి**
**- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి**



కోవూరు, (చైతన్యరథం): సాగునీటి కాలువలలో పూడికలు తీయడం రైతుల పాలిట వరమైందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా ఆమె విడవలూరు గ్రామాన్ని సందర్శించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివిధ సమస్యలకు సంబంధించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధికి రోల్ మాడల్ గా తీర్చిదిద్దాలన్న ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నట్టు తెలిపారు. నేరుగా ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకోవడం కోసమే ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానన్నారు. ధాన్యం విక్రయించిన 24 గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులు జమ అవ్వడమే కాకుండా హమాలి కూలీలు కూడా ప్రభుత్వం అప్పటికప్పుడే చెల్లించడం యిదే మొదటి సారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో ప్రజలు సుభిక్షంగా వున్నారన్నారు. ఎమ్మెల్యేలను ప్రజలతో మమేకం చేయడం కోసమే నెలకో సారి పెన్షన్ల పంపిణీ, స్వచ్ఛ ఆంధ్ర, పబ్లిక్ గ్రీవెన్స్ లాంటి కార్యక్రమాలను చంద్రబాబు నాయుడు గారు రూపకల్పన చేశారన్నారు. విడవలూరులో మిని స్టేడియం నిర్మాణంతో పాటు డిగ్రీ కళాశాల ప్రహరీ నిర్మాణాన్ని కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తానన్నారు. విడవలూరులోని ఇందిరమ్మ కాలనీ, కామాక్షి నగర్ ప్రాంతాలను త్వరలోనే పర్యటించి అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం సాధిస్తానన్నారు. ఎన్నికలలో చేసిన హామీలను ఒక్కోటిగా అమలు చేసుకుంటూ ముందుకెళు తున్నామని అభివృద్ధి సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ పరిపాలన చేయడం చంద్రబాబు నాయుడు గారికే సాధ్యమన్నారు. నిరక్ష్యరాస్యత నిర్మూలనలో ప్రజా ప్రతినిధులు, నాయకులు భాగస్వాములై కోవూరు నియోజకవర్గంలో సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ సూర్యకుమారి, ఎంపీపీ ఏకుల శేషమ్మ, టిడిపి మండల అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, మార్తురు శ్రీనివాసులు రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, సత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వ ప్రతిచర్యతో ఉగ్రముష్కరుల వెన్నులో వణుకుపుట్టాలి

**మన సమాధానం అలా ఉండాలి**
**పహల్గామ్ ఘటన మనస్సును కలచివేసింది**
**టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**





నెల్లూరు, (చైతన్యరథం): అందాల కాశ్మీర్ లో పట్టపగలు ఉగ్రవాదులు జరిపిన మారణకాండ మనస్సును కలచివేస్తోంది. పహల్గామ్‌లో ప్రకృతి అందాలను తిలకించేందుకు వెళ్లిన అమాయకుల ప్రాణాలను ముష్కర మూక బలితీసుకోవడం దుర్మార్గమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రదాడికి బలైపోయిన వారిలో ఇద్దరు తెలుగు వ్యక్తులు ఉండటం, వారిలో ఒకరు బెంగళూరులో స్థిరపడిన కావలి వాసి మధుసూదన్ కావడం బాధాకరమన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. మరోసారి ఇలాంటి దుర్మార్గం జరగకుండా ఉగ్రవాదులకు, వారికి వెన్నుదన్నుగా నిలిచేవారికి వెన్నులో వణుకుపుట్టేలా సమాధానం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కాశ్మీర్‌లో ఉగ్రదాడి బాధాకరం. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణిచివేయాలి. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ముష్కరుల కాల్పుల్లో ఇద్దరు తెలుగు వారితో పాటు హైదరాబాద్ వాసి ఒకరు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం. విశాఖకు చెందిన చంద్రమౌళితో పాటు కావలికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ ఆత్మకు చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. కుటుంబసభ్యులతో కలిసి విహారయాత్రకు వెళ్లిన సోమిశెట్టి మధుసూదన్ ఉగ్రదాడికి బలైపోవడం జీర్ణించుకోలేకపోతున్నాను.

# పొగాకు రైతును ఆదుకుంటాం

**ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హామీ**



ఉదయగిరి, (చైతన్యరథం): కలిగిరిలో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు తమకు సరైన గిట్టుబాటు ధర లేదంటూ ఎమ్మెల్యేకి వివరించారు. గతంలో క్వింటా పొగాకు ధర అధికంగా 33వేల రూపాయలు ఉండగా నేడు 28వేల రూపాయలు మాత్రమే ఉందంటూ తెలిపారు. గ్రేడ్ పొగాకు క్వింటా 20వేలు మాత్రమే ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయగిరి నియోజకవర్గం లో కలిగిరి, వింజమూరు, కొండాపురం, జలదంకి, దుత్తలూరు ఐదు మండలాల్లో సుమారు 1500 మంది రైతులు పొగాకు పంట మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ్నగిట్టుబాటు ధర లేకపోతే నష్టాలు వస్తాయంటూ ఎమ్మెల్యేకి తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పొగాకు బోర్డు ఏఎస్ఓ మురళి పాండేతో ధరల స్థిరీకరణ గురించి మాట్లాడారు. ్నపొగాకు ధరలు పెంపుదలకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లి ధర గిట్టుబాటు ధర కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల పొగాకు రైతులు పాల్గొన్నారు.



# పర్యాటకులపై ఉగ్రదాడి హేయమైన చర్య

**కావలి శాసనసభ్యులు దగుమాటి**



కావలి, (చైతన్యరథం): జమ్మూ కాశ్మీర్ పహాల్ గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ మృతి పట్ల కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సంఘటన కావలిని శోక సముద్రంలో నింపిందని తెలిపారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం నుండి అందవలసిన సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆ కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరుకున్నారు. గురువారం జరిగే అంతిమయాత్రలో తాను కూడా పాల్గొంటానని, కావలి ప్రజలు కూడా పాల్గొని ఆ కుటుంబానికి మనో ధైర్యం కలిగించాలని శాసనసభ్యులు తెలిపారు.

# ప్రజాహిత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

**మజ్జిగ చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**

కోవూరు, (చైతన్యరథం): బుచ్చిరెడ్డిపాళెం పట్టణం బస్టాండ్ సెంటర్లో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చలివేంద్ర ప్రారంభించారు. వేసవి సందర్భంగా ప్రజల దాహార్తి తీర్చేందుకై చలివేంద్ర ఏర్పాటు చేసిన బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతి కమీషనర్ బాలకృష్ణ, ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఇటువంటి ప్రజాహిత కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్లు యరటపల్లి శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్ ఖాన్లతో పాటు టిడిపి నాయకులు బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, బుచ్చిరెడ్డి పాళెం నగర పంచాయతి కౌన్సిలర్లు పాల్గొన్నారు.





# నిలకడగా ఈదర హరిబాబు ఆరోగ్యం

**మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు ముత్తుముల, దామచర్ల, విజయకుమార్**

ఒంగోలు, (చైతన్యరథం): పట్టణంలో నిన్నటిరోజు గుండెపోటుకు గురై సంఘమిత్ర హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు గారిని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, ముత్తుముల అశోక్ రెడ్డి, ‌య బి.ఎన్ విజయ్ కుమార్, పరామర్శించి డాక్టర్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. వారి ఆరోగ్యం నిలకడగానే ఉందని వారికీ మెరుగైన వైద్యం అందుతుందని డాక్టర్లు తెలిపారు.



# కియాతో అమ్మవారుపల్లికి అంతర్జాతీయ కీర్తి

పెనుకొండ /అమ్మవారుపల్లి, (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా మంచి పేరు తెచ్చుకుని, ప్రపంచ పటంలో అమ్మవారుపల్లి పేరు వచ్చిందంటే దానికి కారణం సీఎం చంద్రబాబు నాయుడేనని మంత్రి సవిత అన్నారు. పెనుకొండ మండలం అమ్మవారుపల్లిలో బుధవారం 1 లక్ష 80 వేల లీటర్ల నిల్వ సామర్థ్యం గల రెండు వాటర్ ట్యాంకులు, మోడల్ అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ నిర్వహించారు. కియా సీఈఓ కప్ ఢాంగ్ లీ, లీగల్ అడ్వైజర్ యాంగ్లీమాతో కలిసి ఈ పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ ప్రపంచ పటంలో నిలిపి, అమ్మవారుపల్లి పేరు దేశ విదేశాల్లో వినిపించేలా చేసిన ఘనత చంద్రబాబుదే అన్నారు, గత వైసిపి హయంలో దోచుకో దాచుకో అనే విధంగా పాలన సాగించారని, నాడు ఎన్నో పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ నుండి జగన్ ట్యాక్స్‌కు భయపడి పారిపోయాయని, మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిశ్రమలతో పాటు, రాష్ట్రం అభివృద్ధిలో నడుస్తోందని అన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్, కియా పరిశ్రమతో ఇక్కడి ప్రాంతం అభివృద్ధి చెందిందని, లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి దొరికిందన్నారు, కియా కార్ల పరిశ్రమ యాజమాన్యం సామాజిక బాధ్యతలో భాగంగా అమ్మవారిపల్లిలో నీటి సమస్య తీర్చడానికి రెండు ఓవర్ హెడ్ ట్యాంకులతో పాటు, మోడల్ అంగన్వాడి సెంటర్ నిర్మిస్తున్నారు.

సుస్థిర అభివృద్ధిని నడిపించడానికి చుట్టుపక్కల గ్రామాల నివాసితుల జీవన నాణ్యతను మెరుగుపరచడానికి కీయా కంపెనీ సహాయం అందిస్తోందన్నారు. కియా సోషల్ కంట్రిబ్యూషన్స్ కింద, కంపెనీ స్థానిక సమాజాల వివిధ అవసరాలను తీరుస్తుందని ప్రధానంగా పర్యావరణం, ఆరోగ్యం, విద్య, సమాజ అభివృద్ధిపై దృష్టి సారిస్తుందన్నారు. ప్రజల శ్రేయస్సు సమాజ సమగ్ర అభివృద్ధికి కీయా కంపెనీ తోడ్పడుతోందని తెలిపారు. పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి సీఎస్ఆర్ నిధులు 2 కోట్లతో ఆధునిక వైద్య పరికరాలు అందిచడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజనప్ప కియా యాజమాన్య ప్రతినిధులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## వడ్డెర ఓబన్న విగ్రహ స్థాపనకు భూమిపూజ

పెనుకొండ, (చైతన్యరథం): పెనుకొండ మండల కేంద్రంలో స్వాతంత్ర సమర యోధులు వడ్డెర ఓబన్న విగ్రహ స్థాపనకు ప్రభుత్వ హస్పిటల్ ముందర భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజినప్ప వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

## సమస్యలు చెప్పండి తీరుస్తా

పెనుకొండ, (చైతన్యరథం): నియోజకవర్గం రొద్దం మండలంలోని దొడగట్ట, రెడ్డిపల్లి, తాడంగిపల్లి, కొత్తపల్లి, నారనాగేపల్లి, భూచెర్ల, లోచర్ల, కంబాలపల్లి పంచాయతీ లోని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో సమావేశం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు ( సవిత నిర్వహించారు. గ్రామంలోని సమస్యలను మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకురాగా, అధికారులతో మాట్లాడి త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని నాయకులకు తెలియజెప్పారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని నాయకులకు కార్యకర్తలకు తెలిపారు అదే విధంగా పార్టీ ఆదేశించిన అన్ని కమిటీలను త్వరగా పూర్తీ చేయాలని గ్రామంలోని నాయకులను కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని తెలియజేసిన మంత్రి సవితమ్మ గారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహా రావు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## జమ్మలమడుగు టీడీపీ కార్యకర్తల సమావేశం

జమ్మలమడుగు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భూపేష్ సుబ్బరామిరెడ్డి జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు కార్యకర్తలతో మాట్లాడారు. ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.



## ఉగ్రదాడులకు ఎన్డీఏ ప్రభుత్వం ధీటైన జవాబు ఖాయం : ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం, (చైతన్యరథం): తమ దాడులతో భారతదేశంలో సమైక్యతను దెబ్బతీయాలన్న ఉగ్రవాదుల క్రూరమైన ఆలోచనలు ఇక్కడ చెల్లవని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని బైసారన్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని ఎన్డీఏ ప్రభుత్వం ఉపేక్షించదని వారు కచ్చితంగా తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. ఈ ఘటనలో అమాయక ప్రజలు చనిపోవడం చాలా బాధ కల్గించిందన్నారు. వారి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కశ్మీర్‌లో ఇటీవల రికార్డు స్థాయిలో పర్యాటకుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో, శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ఆ ప్రాంతాన్ని అస్థిరపరిచే కుట్రలు పన్నుతున్నారని అన్నారు. అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా శాంతి విద్రోహ శక్తులు తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఇలాంటి వాటిని ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా ఉపేక్షించరన్నారు. ఉగ్రవాద శక్తులను కూకటి వేళ్లతో పెకిలించేందుకు భారత ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలి పభుత్వం ఎప్పటికీ మద్దతుగా నిలుస్తుందన్నారు. పహల్గామ్ ఘటనలో చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# కలసి కట్టుగా జవాబుదారీగా పనిచేద్దాం

**ప్రజలిచ్చిన అర్జీలకు తక్షణం పరిష్కారం చూపండి**

**వచ్చే గ్రీవెన్స్ నాటికి ఏ అర్జీ పెండింగ్ ఉండకూడదు**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

ఓడి చెరువు, (చైతన్యరథం): ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. ఓడి చెరువు మండల కేంద్రంలోని ఐటిఐ లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలని అధికార యంత్రాంగానికి సూచించారు. గత గ్రీవెన్స్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు ఎలాంటి పరిష్కారం చూపారో వాటిని వెల్లడించాలని ఆయా మండలాల వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత అర్జీలకు పరిష్కారం చూపకుండా తిరిగి అదే సమస్యపై అర్జీలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఇకపై ప్రతి గ్రీవెన్స్ లో వచ్చే ప్రజా సమస్యల ను వచ్చే గ్రీవెన్స్ నాటికి పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అలా చూపని అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. భూ సమస్యలపై మధ్య మార్గంగా ఇరు వర్గాలను కూర్చోబెట్టుకొని రికార్డు ప్రకారం వాటి పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే అధికారులకు తెలిపారు. గ్రామంలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని కోరారు. త్రాగునీటి కి ఇబ్బందులు ఉన్న చోట ట్యాంకర్లు ద్వారా ప్రజలకు నీటి సరఫరా చేయాలని సూచించారు. గ్రామాల్లో సిసి రోడ్లు , డ్రైనేజీ ,లైట్లు, ఉపాధి హామీ పనులు ఎక్కువగా చూపించాలని సూచించారు. ఇళ్ల స్థలాల సమస్యలపైన, పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని అధికారులకు సూచించారు. రెవిన్యూ, త్రాగునీరు ,ఇళ్ల స్థలాలు, ఇండ్లు, పింఛన్లు, ఉపాధి పనులు, పాత పెండింగ్ పనులకు బిల్లులు మంజూరు చేయాలని పలువురు కోరారు. ఓడి చెరువు నుంచి బాబాసపల్లికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉందని వాటిని రోడ్డు విస్తరణ పనులు చేపట్టి న్యాయం చేయాలని ఆ గ్రామస్తులు ఎమ్మెల్యేని కోరారు. మామిళ్ళకుంట్లపల్లి నుంచి ఓడి చెరువుకు గతంలో ఉన్న పూర్వ దారిని వెడల్పు చేసే విధంగా అధికారులు సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు. ఓడి మండల కేంద్రంలో పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ,బిజెపి జనసేన నాయకులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని కోరారు. పేదలకు నీళ్లు పట్టాలు నూతన ఎన్టీఆర్ గృహాలు నూతన పింఛన్లు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కార్యక్రమానికి అమడ గూరు ,ఓడి చెరువు ,నల్లమాడ మండలాల నుంచి వందలాదిమంది ప్రజలు తరలివచ్చారు. భూ సమస్యలు, త్రాగునీటి ఎద్దడి, రోడ్లు, ఉపాధి కల్పించాలని ప్రజల నుంచి సుమారు 238 అర్జీలను ఎమ్మెల్యే ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాల తహసిల్దార్లు ఎంపీడీవోలు ఆర్డబ్ల్యూఎస్ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, ద్వామా, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఐసిడిఎస్, రెవిన్యూ, పోలీస్ తదితర శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు కన్వీనర్లు జయచంద్ర,గోపాల్ రెడ్డి, మైలే శివశంకర్, రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్, మాజీ జెడ్పీటీసీ లు పిట్టా ఓబుల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు సాగునీటి సంఘం అధ్యక్షులు బొడ్డు జయన్న ,తుమ్మల మహబూబ్ బాషా,జాకీర్ , రామాంజీ ,జనసేన కన్వీనర్లు మేకల ఈశ్వర్, బీజేపీ వీరాంజి, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# ముష్కరులే.. మళ్లీ వచ్చారని!

## సైనికులను చూసి కంపించిపోయిన పర్యాటకులు

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన ఐదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడులు చేయడంతో 28మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రూరమైన దాడిలో బయటపడిన బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఉగ్రదాడి సమాచారం అందుకున్న సైనికులు ఘటనా స్థలానికి వెళ్లి.. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా అక్కడ ఉన్న పర్యాటకులు.. వారు కూడా ఉగ్రవాదులే అనుకొని భయంతో వణికి పోయారు. ఉగ్రవాదులు మళ్లీ ఆర్మీ దుస్తుల్లో తమపై దాడి చేయడానికి వచ్చారేమో అనుకొని సైనికులను చూసిన ఓ మహిళ తన చిన్నారిని ఏమీ చేయొద్దని బోరున విలపిస్తూ.. చేతులు జోడించి వారిని వేడుకుంది. ఇతర పర్యాటకులు కూడా భయంతో తమ పిల్లలను దాచడానికి ప్రయత్నించారు. ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్తూ.. తాము భారత ఆర్మీనుంచి.. మిమ్మల్ని రక్షించడానికే ఇక్కడికి వచ్చామని భరోసా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాద దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఆ మహిళ అందులోనుంచి బయటకు రాలేకపోతున్నారని.. ఆ బాధలో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు పేర్కొన్నాయి.

కాశ్మీర్ పౌరులపై జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రదాడుల్లో ఇది ఒకటి. పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత 'లష్కరే తయ్యిబా అనుబంధ విభాగం 'ద రెసిస్టెన్స్ ఫ్రంట్' ఈ మారణహోమానికి తెగబడినట్లు ప్రకటించుకుంది. సైనికుల దుస్తుల్లో వచ్చిన ఐదుగురు ముష్కరులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. మంగళవారం మధ్యాహ్నం 3గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దుండగులు అతి సమీపంనుంచి తుపాకులు ఎక్కుపెట్టి తూటాల వర్షం కురిపించారు. మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడి చేశారు. 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. కాల్పుల శబ్దం విని అప్రమత్తమైన భద్రతా బలగాలు హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టాయి. ప్రధాని మోదీ సూచన మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి శ్రీనగరకు చేరుకున్నారు. మృతుల్లో ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

# ఎయిర్‌పోర్టులోనే మోదీ సమీక్ష



జమ్మూకశ్మీర్లోని అనంతనాగ్ జిల్లాలో పర్యటకులపై భీకర ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సౌదీ అరేబియా పర్యటనను కుదించుకొని హుటాహుటిన భారత్ చేరుకున్నారు. బుధవారం ఉదయం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో దిగిన ప్రధాని మోదీ.. విమానాశ్రయంలోనే అత్యవసర సమావేశం నిర్వహించారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్, విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీతో సమావేశమై ఘటన గురించి చర్చించారు. దాడి తీరును వారు ప్రధానికి వివరించారు.

### భారత్‌కు తిరుగుపయనమైన సీతారామన్

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సైతం అమెరికా పర్యటన కుదించుకుని భారత్‌కు తిరుగుపయనమయ్యారు. ఈ విషయాన్ని ఆర్థిక మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఇప్పటికే కేంద్ర హోంమంత్రి అమిత్ షా శ్రీనగర్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. భద్రతా సంస్థల ఉన్నతాధికారులతో సమావేశమై పరిస్థితులను సమీక్షించారు. నేడు ఆయన దాడి చోటుచేసుకున్న పహల్గాం ప్రాంతానికి వెళ్లి పరిశీలించనున్నారు.

# ఇవీ ముష్కరుల రూపాలు

## ఊహాచిత్రాలు విడుదల చేసిన దర్యాప్తు బృందాలు



జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ముగ్గురు టెర్రరిస్టుల ఊహాచిత్రాలను దర్యాప్తు బృందాలు విడుదల చేశాయి. వీరిని ఆసిఫ్ ఫౌజి, సులేమాన్ షా, అబు తాలాగా గుర్తించారు. మూసా, యూనిస్, ఆసీఫ్ అనే కోడ్‌నేమ్ కూడా ఉన్నట్లు పీటీఐ పేర్కొంది. వీరందరూ జమ్మూకశ్మీర్ కేంద్రంగా పనిచేసే 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ సభ్యులు. ఉగ్రదాడి నుంచి బయటపడిన ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వివరాల ప్రకారం చిత్రాలను రూపొందించారు. టెర్రరిస్టులు పురుషులను వేరుచేసి వారి గుర్తింపులను పరిశీలిస్తున్న సమయంలో బాధితులు వారి ముఖాలను చూశారు. దీంతో జమ్మూకశ్మీర్లో ఉగ్ర వేట తీవ్రమైంది. దీంతోపాటు ఓ ఉగ్రవాది ఆటోమేటిక్ ఆయుధంతో ఉన్న ఫొటోను కూడా విడుదల చేశారు. ఉగ్రవాదులు పర్యాటకులపై దాడికి బైసరన్ లోయనే వ్యూహాత్మకంగా ఎన్నుకొన్నట్లు తెలుస్తోంది. వీలైనంత ఎక్కువ మంది ప్రాణాలు తీసేందుకు వీలుగా దీనిని లక్ష్యంగా చేసుకొన్నారు. ఈ ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు అంతగా ఉండవన్న విషయాన్ని వారు వాడుకొన్నారు. దీనికితోడు పహల్గాం నుంచి ఇక్కడికి రావాలంటే 6.5 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. అది కూడా కాలినడకన లేదా గుర్రాలపైనే సాధ్యమవుతుంది. దీంతో కచ్చితంగా భద్రతా బలగాల రాక, సహాయక చర్యలు ఆలస్యమవుతాయి. ఈ లోయ చుట్టూ చిక్కటి అటవీ ప్రాంతం ఉండటం.. మంచు కరిగిపోవడంతో ఉగ్రవాదులు పారిపోవడం కూడా తేలిక. ఇక ఇక్కడ సైన్యం ఆపరేషన్ చేపట్టినా.. వెంటనే ముష్కరులను గుర్తించలేని పరిస్థితి ఉంటుంది.

### బాడీ కెమెరాలతో చిత్రీకరించి..

మంగళవారం సాయంత్రం 3 గంటల సమయంలో పహల్గాం దాడి మొదలైంది. ముష్కరులు బాడీ కెమెరాలతో దాడిని చిత్రీకరించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. వీటిని హెల్మెట్లకు ధరించినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. తొలుత బాధితులు అందరినీ ఉగ్రవాదులు ఒకచోటుకు చేర్చి వారి గుర్తింపులను తనిఖీ చేశారు. అనంతరం హత్య చేశారు. కొందరిని స్నైపర్ వంటి టెక్నిక్స్ వాడి దూరంనుంచే కాల్చారు.

# గన్ లాక్కునే ప్రయత్నంలో..

## అడ్డుపడిన హార్స్‌రైడన్‌ను చంపేసిన ఉగ్రమూక

జమ్మూకశ్మీర్లో పహల్గాం ప్రాంతంలో అనూహ్యంగా జరిగిన ఉగ్రదాడితో పర్యాటకులు బెంబేలెత్తిపోయారు. ఉగ్రవాదుల బుల్లెట్ల నుంచి తమ ప్రాణాలు కాపాడుకోవాలని ప్రయత్నించారు. ఆ భయానక పరిస్థితిని చూసిన హార్స్ రైడర్ సయీద్ అదిల్ హుస్సేన్ షా వీరోచిత పోరాటం చేశాడు. ఉగ్రవాదులు పర్యటకులపై దాడికి దిగగా అడ్డుకునే ప్రయత్నం చేశాడు. వారినుంచి తుపాకీ లాక్కొనేందుకు ప్రయత్నించాడు. అయితే ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు.

పహల్గాంకు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న బైసరన్ అనే సుందర పర్యటక ప్రదేశంలో ఈ దాడి జరిగింది. పహల్గాం నుంచి సముద్రమట్టానికి 3వేలకుపైగా అడుగుల ఎత్తులో ఉన్న టులియన్ సరస్సుకు వెళ్లాలంటే బైసరన్ పచ్చిక బయళ్ల మీదుగా వెళ్లాల్సిందే. స్వర్గతుల్యమైన ఈ ప్రాంతానికి చేరుకోవాలంటే నడక, గుర్రపుస్వారీ తప్ప మరో రవాణా సదుపాయం లేదు. ట్రెక్కింగుకు వచ్చే సాహసికులు ఇక్కడ తమ క్యాంపులు ఏర్పాటు చేసుకుంటారు. అలా వారు ప్రకృతిని ఆస్వాదిస్తున్నప్పుడే ఈ పాశవిక దాడి జరిగింది. పర్యటకులను కార్ పార్కింగ్ ప్రాంతం నుంచి బైసరన్ పచ్చిక బయళ్ల వద్దకు ఆదిల్ హుస్సేన్ షా గుర్రం మీద తీసుకువెళ్లిన సమయంలోనే ఈ ఘటన జరిగింది. హుస్సేన్ మృతితో అతడి కుటుంబం రోడ్డున పడింది. అతడి మీద ఆధారపడి తల్లిదండ్రులు, భార్యాపిల్లలు ఉన్నారు. వారు తమకు న్యాయం కావాలని అడుగుతున్నారు. "పని నిమిత్తం నా కుమారుడు నిన్న పహల్గాం వెళ్లాడు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఈ దాడి గురించి మాకు తెలిసింది. దాంతో వెంటనే ఫోన్ చేశాం కానీ స్విచ్ఛాఫ్ చేసి ఉంది. తర్వాత సాయంత్రం 4.40 గంటల సమయంలో ఫోన్ రింగ్ అయింది. కానీ ఎవరూ లిఫ్ట్ చేయలేదు. వెంటనే పోలీసెస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా.. దాడిలో నా కుమారుడు గాయపడినట్లు మాకు తెలిసింది" అని హుస్సేన్ తండ్రి సయ్యద్ హైదర్ షా వాపోయారు. అయితే బుల్లెట్ గాయాలకు హుస్సేన్ ప్రాణాలు కోల్పోయాడు.





# ఉగ్రదాడికి గట్టిబదులిస్తాం

## రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనపై కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని.. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని.. కుట్ర పన్నినవారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలువంటి వాటిగురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు.

# మీవెంట మేమున్నాం

## పహల్గాం ఉగ్రదాడిని ఖండించిన ప్రపంచ దేశాలు - భారత్‌కు గట్టి మద్దతు

జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో సాయుధ మూక పాల్పడిన అనాగరిక చర్యను ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ దీనిని హేయమైన చర్యగా అభివర్ణించారు. అమాయకులైన పౌరులపై దాడులు ఆమోదయోగ్యం కాదన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దంపతులు ఈ ఘటనపై స్పందిస్తూ.. పహల్గాంలో జరిగిన విధ్వంసకర ఉగ్రవాద దాడి బాధితులకు సంతాపం తెలియజేశారు. 'జమ్మూకశ్మీర్‌లో పర్యటకులపై దాడి వార్త దిగ్భ్రాంతి కలిగించింది. ఇది అమానవీయ చర్య. బాధితులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాం. అన్నిరకాల ఉగ్రవాదాన్ని చైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుంది' అని చైనా రాయబారి జు ఫీహాంగ్ పేర్కొన్నారు. 'భారత ప్రభుత్వానికి, ప్రజలకు, బాధితుల కుటుంబాలకు సంతాపాన్ని తెలియజేస్తున్నాం. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాం. ఉగ్రవాదంపై పోరాటంలో శ్రీలంక.. భారత్‌కు ఎప్పుడూ తోడుగా ఉంటుంది' అని శ్రీలంక విదేశాంగ మంత్రిత్వ శాఖ సదేశాన్నిచ్చింది. 'పహల్గాంలో జరిగిన అనాగరిక ఉగ్రవాద దాడిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం. ఉగ్రవాదంపై పోరాటంలో ఇజ్రాయెల్ భారత్తో కలిసి పనిచేస్తుంది' అని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహూ ఎక్స్‌లో పోస్టుచేశారు. 'పహల్గాం ఘటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇటువంటి అమానవీయ చర్యలు బాధాకరం. బాధిత కుటుంబాలకు, భారత్‌కు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం' అని ఇటలీ ప్రధాని జార్జియా మెలోని పేర్కొన్నారు. 'పహల్గాంలో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడి అమాయకుల ప్రాణాలను బలిగొంది. బాధితుల దృశ్యాలు కలిచివేస్తున్నాయి. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో మాల్దీవుల ప్రభుత్వం స్థిరంగా



ఉంది. ఈ క్లిష్ట సమయంలో భారత్‌కు మద్దతుగా ఉంటాం' అని మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు పేర్కొన్నారు. 'భారతదేశంలో జరిగిన ఒక దారుణమైన ఉగ్రదాడిలో డజన్ల కొద్దీ పౌరులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం' అని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ సందేశమిచ్చారు. 'జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిని ఖండిస్తున్నాం. ఇందులో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఈయూ ఎప్పటికీ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉంటుంది' అని ఈయూ విదేశాంగ వ్యవహారాల ప్రతినిధి కాజా కల్లాస్ పేర్కొన్నారు. 'జమ్మూలో జరిగిన క్రూరమైన దాడిని వ్యతిరేకిస్తున్నాం. అమాయక ప్రజల మరణం తీవ్రంగా కలిచివేసింది. ఈ కష్ట సమయంలో జర్మనీ భారత్ వెంట ఉంటుంది. బాధితుల కుటుంబాలకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం' అని జర్మనీ విదేశాంగ కార్యాలయం ప్రకటించింది. 'ఈ నేరపూరిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా భద్రత, స్థిరత్వాన్ని దెబ్బతీసే లక్ష్యంతో జరిగే అన్నిరకాల ఉగ్రవాద చర్యలను ఖండిస్తున్నాం' అని యూఏఈ విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# కశ్మీర్‌ను వీడుతున్న టూరిస్టులు

## ఆరు గంటల్లో 3300మంది..



జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి భయభ్రాంతులకు గురిచేసింది. ఈ ఘటనతో వణికిపోయిన పర్యాటకులు వీలైనంత త్వరగా ఆ ప్రాంతాన్ని వీడుతున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో ప్రజలు సొంత ప్రాంతాలకు తిరుగు ప్రయాణమయ్యారు. కేవలం 6 గంటల వ్యవధిలోనే 3,300 మంది శ్రీనగర్‌ను వీడినట్లు కేంద్ర పౌరవిమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. "ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీనగర్‌నుంచి పర్యాటకుల సురక్షిత ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేశాం. విమానాశ్రయంలో రద్దీ దృష్ట్యా ప్రత్యేక సదుపాయాలు కల్పించాం. ఆహారం, నీరు అందించాం. బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీనగర్ ఎయిర్‌పోర్టు నుంచి 20 విమానాలు వెళ్లాయి. 3,337 మంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని వీడారు. ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు విమానాలు అందుబాటులో ఉంచాం. టికెట్ ధరలు పెంచొద్దని విమానయాన సంస్థలను ఆదేశించాం. ఇప్పటికే అన్ని ఎయిర్‌లైన్లు టికెట్ క్యాన్సిలేషన్, రీషెడ్యూల్ ఛార్జీలను రద్దు చేశాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో మనమంతా పర్యటకులకు అండగా నిలవాలి" అని కేంద్రమంత్రి తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

### పర్యాటకులు వీడుతుంటే బాధగా ఉంది: ఒమర్ అబ్దుల్లా

మరోవైపు తాజా పరిణామాలపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి స్పందించారు. "కశ్మీర్ లోయనుంచి అతిథులు వీడుతుంటే నా హృదయం ద్రవిస్తోంది. అయితే వారు ఎందుకు వెళ్లిపోవాలనుకుంటున్నారనేది నేను అర్థం చేసుకోగలను. పర్యాటకుల తిరుగు ప్రయాణం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. కేంద్రం కల్పించిన అదనపు విమానాలతో పాటు రోడ్డు మార్గంలోనూ ప్రయాణ సౌకర్యాలు కల్పించాం" అని సీఎం వెల్లడించారు.

# ఎవరీ ఖలీద్.. ఆసిఫ్ ఫౌజీ?

## పహల్గాం ఉగ్రదాడి ఘటన



జమ్మూకశ్మీర్ పహల్గాంలో ఉగ్రదాడి వెనుక పాక్ లష్కరే (ఎస్ఈటీ) కమాండర్ ఖలీద్ పేరు బయటకు వచ్చింది. అసలు ఎవరితడు.. పహల్గాం దాడితో సంబంధం ఏమిటీ అనేది తేల్చేపనిలో దర్యాప్తు బృందాలున్నాయి. పాకు చెందిన లష్కరే సంస్థలో ఖలీద్ చాలా కీలక వ్యక్తి. అతడి అసలు పేరు సైపుల్లా కసూరి. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్‌కు అత్యంత సన్నిహితుడు. ఖలీద్ ప్రస్తుతం లష్కరే పెషావర్ ప్రధాన కార్యాలయానికి అధిపతి, అతడిని మిల్లీ ముస్లింలీగ్ సంస్థకు అధ్యక్షుడిగా కూడా చెబుతుంటారు. ఇది హాఫీజ్ సయీద్‌కు చెందిన జమాత్ ఉద్ దవా (జేయూడీ)కు రాజకీయ విభాగం. ఈ జమాత్ విభాగం పంజాబ్ ప్రావిన్స్ సమన్వయ విభాగం కూడా ఇతడే చూస్తున్నాడు. ప్రస్తుతం జేయూడీని అమెరికా విదేశాంగశాఖ లష్కరే అనుబంధ సంస్థగా గుర్తించి.. ఉగ్ర ముద్ర వేసింది.

### పాక్ ఆర్మీతో కలిసి పనిచేశాడా..?

ఈ ఉగ్రదాడిలో ఉగ్రవాదుల బృందానికి నాయకత్వం వహించింది ఆసిఫ్ పౌజీగా భావిస్తున్నారు. అతడు జమ్మూకశ్మీర్ ప్రాంతానికి చెందినవాడే. తాజాగా దర్యాప్తు బృందాలు విడుదల చేసిన ఊహా చిత్రాల్లో ఫౌజీది కూడా ఉంది. ఇతడు పాకిస్థాన్ ఆర్మీతో కలిసి పనిచేయడంతో పేరు వెనక ఫౌజీ అనేది వచ్చినట్టు ఇండియా టీవీ కథనం పేర్కొంది. ఈ దాడి తర్వాత ఉగ్రవాదులు ముజఫరాబాద్‌లోని సేఫ్ హౌస్ దిశగా వెళ్లినట్టు దర్యాప్తు బృందాలు అనుమానిస్తున్నాయి.

# ఉగ్ర రక్కసిపై గళమెత్తిన కశ్మీర్




ఉగ్ర రక్కసికి జమ్మూకశ్మీర్ మరోసారి ఉలిక్కిపడింది. పహల్గాంలో చోటుచేసుకున్న ఉగ్రదాడితో స్థానికుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. దీంతో శ్రీనగర్ సహా స్థానికంగా అనేక ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంద్ పాటించారు. వీధుల్లోకి వచ్చి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ మాట్లాడుతూ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. తాజా ఘటనతో కశ్మీరీలు సిగ్గుతో తల దించుకుంటున్నారన్నారు. అటు నేషనల్ కాన్ఫరెన్స్ కూడా లాలౌక్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టింది.

### ఆరేళ్లలో తొలిసారి..

రాజకీయ పార్టీలు సహా అన్ని వర్గాల ప్రజలు ఉగ్ర చర్యలను ఖండిస్తూ నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో శ్రీనగర్ సహా అనేక చోట్ల బంద్ పాటించారు. కశ్మీర్ ఆర్థిక వ్యవస్థ మూలాలను దెబ్బతీశారని ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే, ఇటీవలి కాలంలో దుకాణాలు మూతపడటం ఇదే తొలిసారి. ఆగస్టు 2019కు ముందు ఇక్కడ ఇటువంటివి సర్వసాధారణం కాగా.. ఆర్టికల్ 370 రద్దు తర్వాత, గత ఆరేళ్లలో కాశ్మీర్లో బంద్ పాటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. "ఇటువంటివి మళ్లీ పునరావృతం కాకూడదు. కాశ్మీర్ పేరుతో, ఏదైనా వర్గంపేరుతో ఇలాంటివి మరోసారి జరగకూడదు. అమాయకుల ప్రాణాలు తీయడం అంటే మొత్తం మానవాళినే చంపడంతో సమానం" అని హాజీ బాషిర్ అహ్మద్ అనే శ్రీనగర్‌వాసి మీడియాతో పేర్కొన్నాడు. వీలైనంత త్వరగా ఉగ్రవాద మూలాలను పెకిలించేలా చర్యలు చేపట్టాలని స్థానిక పండ్ల వ్యాపారి జీఎం బాండే పేర్కొన్నాడు. కశ్మీరీ ప్రజలు ఉగ్రవాదానికి ఎప్పుడూ వ్యతిరేకమేనన్నాడు. అయితే, కశ్మీరీ సమాజాన్ని కించపరచడం, స్థానిక ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం ఏంచర్య తీసుకున్నా తాము మద్దతు ఇస్తామన్నారు.

### ప్రపంచానికి సందేశం చాటేందుకే..

ఉత్తర కాశ్మీర్‌లోని కుప్వారా జిల్లా హంద్వారాలో నిరసనలు చేపట్టారు. ఉగ్రచర్యకు వ్యతిరేకంగా దక్షిణ కశ్మీర్‌లోనూ నిరసనలు వెల్లువెత్తాయి. 2016లో హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాది బుర్హాన్ వానీ హతమైన తర్వాత ఇదేవిధంగా స్థానికులు వీధుల్లోకి వచ్చారు. కశ్మీరీలు ఉగ్రవాదంతో లేరనే సందేశాన్ని ప్రపంచానికి చాటేందుకే ఈ నిరసనలు చేస్తున్నామని, పర్యటకులపై దాడిని ఖండిస్తున్నామని స్థానిక సామాజిక కార్యకర్త తౌసీఫ్ అహ్మద్ పేర్కొన్నారు.

దాడికి పాల్పడినవారు జమ్మూ కశ్మీర్ ప్రజల మేలు కోరే వారుకాదని నేషనల్ కాన్ఫరెన్స్ నేత, శ్రీనగర్ ఎంపీ ఆగా సయ్యద్ రుహుల్లా మెహ్దీ పేర్కొన్నారు. నిందితులను త్వరలోనే పట్టుకొని చట్టం ముందు నిలబెడుతామన్నారు. రాంబన్ జిల్లాలోనూ నిరసనలు జరిగాయి. ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనలతో విలవిలలాడుతున్నప్పటికీ.. ఉగ్రదాడికి నిరసనగా బంద్ పాటించి శాంతియుతంగా నిరసనలు చేపట్టారు. ఈ పట్టణ చరిత్రలో తొలిసారిగా హిందూ, ముస్లింవర్గాలు కలిసి ఉగ్రచర్యకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం గమనార్హం.

# టీఆర్‌ఎఫ్‌లో సుశిక్షతులైన లష్కరే ఉగ్రవాదులు

పాక్‌కు చెందిన లష్కరే ముసుగు సంస్థ టీఆర్‌ఎఫ్ (ది రెసిస్టెన్స్ ఫ్రంట్) నియామకాల విషయంలో చాలా పక్కాగా వ్యవహరిస్తోందని ఇంటెలిజెన్స్ వర్గాలు పసిగట్టాయి. లష్కరే కోర్ గ్రూప్ నుంచి టీఆర్‌ఎఫ్‌కి నియామకాలు చేపట్టినట్లు తెలుస్తోంది. గత నాలుగేళ్లగా ఈ సంస్థ రోజువారీ వలస కూలీలు, పౌరులను లక్ష్యంగా చేసుకొని హఠాత్తుగా దాడులు చేసేది. అంతేకాదు.. 2021 శ్రీనగర్ వాయుసేన స్థావరంపై జరిపిన జంట డ్రోన్ల దాడుల వెనక కూడా ఇదే సంస్థ హస్తం ఉంది. 2020 నుంచి పౌరులపై జరిపిన దాడుల వెనుక దీని పాత్ర ఉంది. మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ నేత గులామ్ నబీ ఆజాద్‌ను కూడా టీఆర్‌ఎఫ్ బెదిరించింది. స్థానికుల్లో, కశ్మీర్ సందర్శకుల్లో భయం పెంచడమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తోంది. ఇది నేరుగా భద్రతాదళాలతో తలపడదు. కేవలం హిట్ అండ్ రన్ (దాడి చేసి పారిపోవడం) వ్యూహాన్ని అమలు చేస్తుంది. ఇక టీఆర్‌ఎఫ్ కమాండర్ సజ్జాద్ గుల్ను కేంద్రం ఉగ్రవాదిగా ప్రకటించింది. ఈ సంస్థకు క్షేత్ర స్థాయిలో ఉండే ఓవర్ గ్రౌండ్ వర్కర్స్ సహాయ సహకారాలు అందిస్తున్నారు. దీంతో స్థానికంగా ఉన్న వ్యక్తులను ఎంపిక చేసుకొని దాడులు చేయగలుగుతోంది. కాశ్మీర్లో స్థానికేతరుల హత్యలపై ఇన్వెస్టిగేషన్ చేపట్టిన జాతీయ దర్యాప్తు సంస్థ సోదాలు చేపట్టింది. దీంతో చాలామంది ఇళ్ల నుంచి టీఆర్‌ఎఫ్‌కు సంబంధించిన కీలక పరికరాలు, ఇతర వస్తువులు లభించాయి. క్షేత్ర స్థాయిలో వారు టీఆర్‌ఎఫ్ సభ్యులకు ఆశ్రయం ఇవ్వడం, ఆహారం సమకూర్చడం, ఇతర సరకులు చేర్చడం వంటివి చేస్తుంటారు.

# దంచికొట్టిన హిట్ మ్యాన్..

# ఎస్ఆర్‌హెచ్‌పై ముంబై సూపర్ విక్టరీ



ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్ విజయాలతో దూసుకుపోతోంది. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్ పరాజయాల పరంపర అలాగే కొనసాగుతోంది. ఇవాళ ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 7 వికెట్ల తేడాతో ఓటమి పాలైంది. 144 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన ముంబై ఇండియన్స్ 15.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని పూర్తి చేసింది. రోహిత్ శర్మ 46 బంతుల్లోనే 70 పరుగులతో అద్భుతంగా ఆడాడు. సూర్యకుమార్ యాదవ్ 19 బంతుల్లోనే 40 పరుగులు చేశాడు. ఈ సీజన్ లో తొలి రెండు మ్యాచ్?ల్లో ఓడిపోయిన ముంబై జట్టు పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచి ఇప్పుడు మళ్లీ మూడో స్థానానికి చేరుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 8 వికెట్లకు 143 పరుగులు మాత్రమే చేయగలిగింది. ముంబై జట్టు 16వ ఓవర్లో కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి మ్యాచ్ గెలిచింది. 8 మ్యాచ్‌ల్లో హైదరాబాద్‌కు ఇది ఆరో ఓటమి.

హెన్రిచ్ క్లాసెన్ 44 బంతుల్లో 71 పరుగులు, అభినవ్ మనోహర్ 43 పరుగులు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ స్కోరును చేరుకోవడానికి సహాయపడ్డారు. సన్‌రైజర్స్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 35 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి దారుణంగా ఆడింది. దీని తర్వాత క్లాసెన్ ఇన్నింగ్స్ బాధ్యతను స్వీకరించాడు. క్లాసెన్ తన ఇన్నింగ్స్‌లో తొమ్మిది ఫోర్లు, రెండు సిక్సర్లు బాదాడు. హెన్రిచ్ క్లాసెన్ ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన అభినవ్ మనోహర్ తో కలిసి 99 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు. అభినవ్ 37 బంతుల్లో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లతో 43 పరుగులు చేశాడు. ట్రెంట్ బౌల్ట్ 4 ఓవర్లలో 26 పరుగులకు 4 వికెట్లు పడగొట్టగా, దీపక్ చాహర్ 4 ఓవర్లలో 12 పరుగులకు 2 వికెట్లు పడగొట్టాడు.

సన్‌రైజర్స్ టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ పూర్తిగా విఫలమయ్యారు. ఇషాన్ కిషన్ (1) బ్యాట్‌ను తాకకపోయినా, బంతి వికెట్ కీపర్ చేతుల్లోకి వెళ్లినా మైదానం విడిచి వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. దీపక్ చాహర్ వేసిన బంతి లెగ్ సైడ్ వెలుపలికి వెళుతుండగా, అంపైర్ వైడ్ గా ప్రకటించాడు కానీ కిషన్ వెనక్కి వెళ్లడం చూసి,అంపైర్ తన వేలును పైకెత్తాడు. ట్రావిస్ హెడ్ (0) ట్రెంట్ బౌల్ట్ వేసిన బంతిని థర్డ్ మ్యాన్ దిశగా ఆడగా.. నమన్ ధీర్ క్యాచ్ తీసుకోవడంతో ఔటయ్యాడు. అభిషేక్ శర్మ (ఎనిమిది) సిక్స్ తో ఆరంభించాడు కానీ బౌల్ట్ బౌలింగ్ లో విఘ్నేష్ పుతూర్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఇంతలో దీపక్ చాహర్ బౌలింగ్‌లో మిడ్-ఆన్‌లో మిచెల్ సాంట్నర్‌కు నితీష్ కుమార్ రెడ్డి క్యాచ్ ఇచ్చాడు. పవర్ ప్లేలో సన్‌రైజర్స్ 24 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది.

### ముంబై లక్ష్యాన్ని సాధించింది

144 పరుగుల సులభమైన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబై జట్టుకు ఆరంభం పేలవంగా ముగిసింది. ర్యాన్ రికెల్టన్ 8 బంతుల్లో 11 పరుగులు చేసి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. కానీ దీని తర్వాత బ్యాటింగ్ కు వచ్చిన విల్ జాక్స్ రోహిత్ శర్మకు బాగా సపోర్ట్ చేశాడు. విల్ జాక్స్ 19 బంతుల్లో 22 పరుగులు చేశాడు. కానీ హిట్‌మ్యాన్‌తో కలిసి అతను 64 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. రోహిత్ శర్మ అద్భుతమైన హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ ఆడాడు. తన %ు%-20 కెరీర్‌లో 12 వేల పరుగులు కూడా పూర్తి చేశాడు. రోహిత్ శర్మ 46 బంతుల్లో 70 పరుగులు చేశాడు. 8 ఫోర్లు కాకుండా, అతను 3 సిక్సర్లు కూడా కొట్టాడు. ముంబై 15.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. సన్ రైజర్స్ బౌలర్లలో జయదేవ్ ఉనద్కత్, జీషన్ అన్సారీ, ఎషాన్ మలింగ తలో వికెట్ తీశారు.

## చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ

టీ20 క్రికెట్‌లో 12 వేల పరుగులు పూర్తి చేసిన రెండో భారతీయుడిగా వెటరన్ బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ రికార్డు సృష్టించాడు. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ 41వ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై తన 12వ పరుగుతో ముంబై ఇండియన్స్ స్టార్ ఈ మైలురాయిని సాధించాడు. మొత్తం మీద రోహిత్ శర్మ ఈ ఘనత సాధించిన ఎనిమిదో బ్యాటర్ అయ్యాడు.

**ఈ దిగ్గజాల సరసన చేరిన రోహిత్ శర్మ**

రోహిత్ శర్మ ఇప్పుడు 456 టీ20లలో (443 ఇన్నింగ్స్‌లు) 12,000 పరుగులు దాటాడు. రోహిత్ శర్మ తన 17 సంవత్సరాల కెరీర్‌లో 8 సెంచరీలు 79 అర్ధ సెంచరీలు చేశాడు. ఈ ఫార్మాట్‌లో పరుగుల పరంగా రోహిత్ కంటే క్రిస్ గేల్ (14,562), అలెక్స్ హేల్స్ (13,610), షోయబ్ మాలిక్ (13,571), కీరన్ పొలార్డ్ (13,537), విరాట్ కోహ్లీ (13,208), డేవిడ్ వార్నర్ (13,019), జోస్ బట్లర్ (12,469) రోహిత్ శర్మ కంటే ముందున్నారు.

**ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడు**

రోహిత్ శర్మ చేసిన టీ20 పరుగులలో 6,700కు పైగా ఐపీఎల్‌లోనే వచ్చాయి. రోహిత్ శర్మ ప్రస్తుతం ఈ లీగ్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో ఆటగాడిగా ఉన్నాడు. విరాట్ కోహ్లీ(8,326) తర్వాత రోహిత్ శర్మ రెండో స్థానంలో ఉన్నాడు. రోహిత్ శర్మ 265 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో ఆడాడు. 30 సగటుతో ఐపీఎల్ లో రెండు సెంచరీలు, 44 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ జట్టుకు ఐదు ఐపీఎల్ టైటిల్స్ ను గెలిపించాడు.

**టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు**

2024లో రోహిత్ శర్మ భారత్‌కు ఐసీసీ టీ20 ప్రపంచ కప్ ను అందించిన తర్వాత టీ20 క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. రోహిత్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రికెట్ లో 4 వేల కంటే ఎక్కువ పరుగులు చేసి ముగ్గురు క్రికెటర్లలో ఒకడు. మరో ఇద్దరు విరాట్ కోహ్లీ, బాబర్ ఆజం. ఈ జాబితాలో రోహిత్ శర్మ అగ్రస్థానంలో ఉన్నాడు. రోహిత్ శర్మ అంతర్జాతీయ టీ20 క్రికెట్ లో 4,231 పరుగులు సాధించాడు.

**కెప్టెన్‌గా 6,000 కంటే ఎక్కువ టీ20 పరుగులు**

టీ20 క్రికెట్‌లో కెప్టెన్‌గా 6,000 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఐదుగురు ఆటగాళ్లలో రోహిత్ ఒకరు. రోహిత్ శర్మ ఈ రికార్డును కోహ్లీ (6,564), ఎంఎస్ ధోని (6,220-ప్లస్), ఫాఫ్ డు ప్లెసిస్ (6,137), జేమ్స్ విన్స్ (6,131) లతో పంచుకున్నాడు.

## ఫిడే మహిళల గ్రాండ్ చెస్ టోర్నీ విజేతగా కోనేరు హంపి

తెలుగు తేజం, గ్రాండ్మాస్టర్ కోనేరు హంపి ఫిడే మహిళల గ్రాండ్ ప్రి చెస్ టోర్నీ విజేతగా నిలిచింది. పుణె వేదికగా నిర్వహించిన ఈ చెస్ టోర్నీలో తుదిపోరు సమయానికి జు జినర్ (చైనా)తో కలిసి ఆమె అగ్రస్థానంలో కొనసాగింది. ఫైనల్ రౌండ్‌లో కోనేరు హంపి బల్గేరియాకు చెందిన నుర్గుయిల్ సలిమోవాపై 1-0 తేడాతో విజయం సాధించింది. మరోవైపు, జు జినర్ సైతం రష్యాకు చెందిన పొలినా షువలోవాపై గెలుపొందింది. దీంతో ఇద్దరూ మొదటి స్థానంతో ముగించినట్లయ్యింది. అయితే.. అత్యుత్తమ టై-బ్రేక్ ఆధారంగా హంపి టైటిల్ విజేతగా నిలిచింది. మరో తెలుగమ్మాయి ద్రోణవల్లి హారిక.. ముంగంతూల్ బతుయాగ్ (మంగోలియా)తో: వైశాలి.. సలోమ్ మెలియా (జార్జియా)తో: దివ్య దేశముఖ్.. ఎలీనా కష్లీన్‌స్కాయా (రష్యా)తో తమ గేమ్‌లను డ్రాగా ముగించారు.



# పాకిస్థాన్‌తో క్రికెట్ వద్దు

*- మాజీ క్రికెటర్ శ్రీవాత్సవ్ గోస్వామి*

జమ్మూకశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడితో దేశం ఉలిక్కిపడింది. ఉగ్రవాద చర్యపై యావత్ క్రీడా లోకం విచారం వ్యక్తం చేసింది. పలువురు టీమ్‌ఇండియా క్రికెటర్లు బాధితులకు సంతాపం ప్రకటించారు. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ శ్రీవాత్సవ్ గోస్వామి పాకిస్థాన్ చర్యలపై మండిపడ్డాడు. ఇక పాకిస్థాన్‌తో భారత్ క్రికెట్ సంబంధాలు తెంచుకోవాలని అన్నాడు. భవిష్యత్‌లో పాక్‌తో టీమ్‌ఇండియా క్రికెట్ ఆడకూడదని బీసీసీఐకి లేఖ రాశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశాడు.

'వాళ్లతో క్రికెట్‌కు నో చెప్పండి. పాకిస్థాన్‌తో మనం క్రికెట్ ఆడవద్దు. ఇప్పుడే కాదు ఇంకెప్పటికీ వద్దు. పాకిస్థాన్ ఆతిథ్యమిచ్చిన ఛాంపియన్స్ ట్రోఫీకి టీమిండియాను అక్కడకి పంపనందుకు కొందరు ఏదో ఏదో మాట్లాడారు. రాజకీయాల కంటే క్రీడలే ఎక్కువ అని అన్నారు. మరి ఇప్పుడు జరిగిందేంటి ఇండియన్స్‌ను చంపడమే వాళ్లకు జాతీయ క్రీడ అయ్యింది. వాళ్లు అలాగే ఆడితే మనం కూడా అదే భాషలో సమాధానం చెప్పాలి. అంతేకానీ బ్యాట్‌లు, బంతులతో కాదు. సంకల్పం, సహనంతో సమాధానం చెప్పాలి'


SAY NO TO CRICKET !!!!

And this is exactly why I say — you don't play cricket with Pakistan. Not now. Not ever.

When BCCI or the government refused to send India to the Champions Trophy in Pakistan, some had the audacity to say, "Oh, but sport should rise above politics."

Really?
Because from where I stand, murdering innocent Indians seems to be their national sport.

And if that's how they play — then it's time we respond in a language they truly understand.
Not with bats and balls. But with resolve. With dignity. With zero tolerance.

I'm furious. I'm devastated.
Just a few months ago, I was in Kashmir for the Legends League — I walked through Pahalgam, met the locals, saw hope returning to their eyes. It felt like peace had finally found its way back.

And now... this bloodshed again.
It breaks something inside you.
It makes you question how many more times we're expected to stay silent, stay "sporting," while our people die.

No more. Not this time.

'నాకు చాలా కోపంగా ఉంది. ఎంతో బాధపడుతున్నాను. కొన్నినెలల కిందట లెజెండ్స్ లీగ్ ఆడేందుకు నేను కాశ్మీర్ వెళ్లాను. పాహల్గామ్‌ను కూడా సందర్శించాను. స్థానికులతో మాట్లాడాను. వాళ్లలో మళ్లీ చిగురించిన ఆశను చూశాను. అక్కడ శాంతి తిరిగివచ్చిందనిపించింది. కానీ ఇప్పుడు మళ్లీ రక్తపాతం. ఇది మనసును కుదిపేస్తుంది. మనవాళ్లు చనిపోతుంటే ఎన్నిసార్లు మౌనంగా,



క్రీడా భావనతో ఉండమంటారా? ఇక చాలు. ఈసారి అలా ఉండదు' అని శ్రీవాత్సవ్ రాసుకొచ్చాడు.

అయితే ఇరుదేశాల మధ్య భద్రతా కారణాల వల్ల భారత్- పాక్ మధ్య 2013 నుంచి ద్వైపాక్షిక సిరీస్‌లు లేవు. ఈ దాయాది దేశాలు కేవలం ఐసీసీ టోర్నమెంట్‌ల్లోనే పోటీ పడుతున్నాయి. ఇక టీమ్‌ఇండియా చివరిసారిగా 2008లో పాకిస్థాన్‌లో పర్యటించింది.

కాగా, కశ్మీర్ పహల్గామ్ ప్రాంతంలోని బైసరన్‌లో మంగళవారం పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో 28మంది టూరిస్టులు మృతి చెందగా, మరో 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ దాడిని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ సహా పలువురు తీవ్రంగా ఖండించారు.

## సారంగపాణికి సెన్సార్ పూర్తి

'కోర్ట్' సినిమాతో హిట్ అందుకున్న ప్రియదర్శి ఇప్పుడు 'సారంగపాణి జాతకం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ సినిమాను దర్శకుడు ఇంద్రగంటి మోహన్ కృష్ణ డైరెక్ట్ చేయడంతో –మూవీపై మంచి బజ్ క్రియేటైంది. ఇక ఏప్రిల్ 25న సినిమా రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈ క్రమంలో చిత్రం సెన్సార్ పనులు ముగించుకుంది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. ప్రేక్షకులను ఆకట్టుకునే ఎంటర్‌టైన్‌మెంట్ సినిమాలో పుష్కలంగా ఉండబోతుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ప్రియదర్శి, వెన్నెల కిషోర్ మధ్య వచ్చే కామెడీ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను అలరిస్తాయని చిత్ర యూనిట్ చెబుతోంది. ఇక ఈ సినిమాలో రూపా కొడవయుర్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. మరి సినిమా ఎలాంటి రిజల్ట్ అందుకుంటుందో చూడాలి.






## హృదయవిదారకం!



జమ్మూకశ్మీర్లోని పహల్గాంలో మంగళవారం ఉగ్రవాదులు తెగబడ్డారు. ప్రకృతి అందాలను చూసి పరవశిస్తోన్న వారిపై పాశవికంగా దాడిచేసి 28మందిని పొట్టన పెట్టకున్నారు. ఈపెను విషాదంపై సినీ ప్రముఖులు స్పందిస్తున్నారు.దాడిని ఖండిస్తూ మృతులకు సంతాపం తెలుపుతున్నారు. దీనిపై వీడియో చేస్తూ బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ కన్నీరు పెట్టుకున్నారు. ఇది మాటలకు అందని విషాదమన్నారు. ఇది క్షమించరాని చర్య అని చిరంజీవి పోస్ట్ పెట్టారు. 28మంది అమాయకులను బలిగొన్న దారుణమైన దాడి హృదయ విదారకమైనది. ఇది క్షమించరాని క్రూరమైన చర్య. మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. వారి నష్టం తీర్చలేనిది. – చిరంజీవి

బాధితులను చూస్తుంటే నాహృదయం బరువెక్కుతోంది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. శాంతి కోసం ప్రార్థిస్తున్నా – ఎన్టీఆర్

ఇది క్షమించరాని చర్య. ఉగ్ర చర్యపై అందరూ మౌనం వీడండి. వారిపై ప్రతీకారం తీర్చుకోవాలి. వారికి తగినవిధంగా బుద్ధి చెప్పాలి.– సంజయ్‌దత్


ఈ దాడి భయంకరమైనది. అమాయకులను చంపడం చాలా దారుణం. మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నా – అక్షయ్ కుమార్

పహల్గాం ఉగ్రదాడి గురించి తెలిసి దిగ్భ్రాంతి చెందాను. హృదయం బరువెక్కింది. సైనిక దుస్తుల్లో వచ్చి కాల్పులు జరపడం అన్యాయం. ఇలాంటి అనాగరిక చర్యల వల్ల వచ్చే కోపాన్ని అణచివేయలేకపోతున్నా. ప్రాణాలు కోల్పోయిన వారికుటుంబాల కోసంప్రార్థిస్తున్నా. మేమంతా మీ వెంట ఉన్నాం. ఈ బాధ నుంచి కోలుకునే ధైర్యాన్నివ్వాలని దేవుడిని వేడుకుంటున్నా. – జాన్వీ కపూర్

అమాయక పర్యటకులపై జరిగిన పిరికిపంద ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా. నాగరిక ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటు ఉండకూడదు. ఈ దుర్మార్గపు చర్య ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు. – సోనూసూద్

పహల్గాం ఎంతో అందమైన ప్రదేశం. అక్కడ జరిగిన దాడి గురించి తెలిసి నా గుండె పగిలిపోయింది. బాధిత కుటుంబాలకు నా సానుభూతి తెలియజేస్తున్నా. మృతి చెందిన అమాయకుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

– అల్లు అర్జున్





## సానాకి సుక్కూకి మధ్యలో..

గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' చిత్రంలో నటిస్తున్నాడు. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా మేకర్స్ దీన్ని రూపొందిస్తున్నారు. ఇక ఈ సినిమాలో రామ్‌చరణ్ రఫ్ లుక్‌లో కనిపిస్తున్నాడు. కాగా, ఈ సినిమా తర్వాత చరణ్ తన నెక్స్ట్ చిత్రాన్ని క్రియేటివ్ జీనియస్ సుకుమార్ డైరెక్షన్‌లో చేసేందుకు రెడీ అవుతున్నాడు. అయితే, సుకుమార్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌ను స్టార్ట్ చేసేందుకు మరికొంత సమయం తీసుకోనున్నాడట. చరణ్ మూవీ కోసం ఆయన స్క్రిప్ట్ వర్క్ కూడా స్టార్ట్ చేయాల్సి ఉంది. దీంతో చరణ్ 'పెద్ది' చిత్ర షూటింగ్ ముగించుకుని, వెంటనే ఓ సినిమా చేయాలని భావిస్తున్నాడట.ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై చరణ్ సినిమా చేసేందుకు అంగీకరించాడు. దీంతో సుకుమార్ కంటే ముందు ఈ ప్రాజెక్ట్‌ను తెరకెక్కించాలని చరణ్ ప్లాన్ చేస్తున్నాడట. ఈ సినిమా కోసం డైరెక్టర్‌ను ఫిక్స్ చేయాల్సి ఉందట. మరి నిజంగానే సుకుమార్‌తో మూవీకంటే ముందు చరణ్ మరో సినిమాను చేస్తాడా? లేదా? అనేది చూడాలి.

## గ్రహాలు అనుకూలిస్తేనే...

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో మనం చూశాం. ఈ సినిమాను దర్శకుడు నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేయగా పూర్తి సైన్స్ ఫిక్షన్ మూవీగా అదిరిపోయే గ్రాఫిక్స్‌తో చిత్రం ప్రేక్షకులు ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాలో ప్రభాస్ భైరవ అనే పాత్రలో నటించిన తీరు అభిమానులను ఆకట్టుకుంది. కాగా సినిమాకు సీక్వెల్ కూడా ఉంటుందని చిత్ర యూనిట్ గతంలోనే వెల్లడించింది. దీంతో సినిమా ఎప్పుడెప్పుడు తెరకెక్కుతుందా? అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాపై తాజాగా దర్శకుడు నాగ్‌అశ్విన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. 'కల్కి 2' చిత్రం రిలీజ్ కావాలంటే 3–4 గ్రహాలు అనుకూలించాలని గతంలో చెప్పాను. కానీ, ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ కావాలంటే ఏకంగా 7–8 అనుకూలించాలి అని నాగ్ అశ్విన్ అన్నారు. ఇక ఈ సీక్వెల్ చిత్రం



పట్టాలెక్కాలంటే ప్రభాస్ ప్రస్తుతం కమిట్ అయిన సినిమాలు పూర్తి చేయాల్సి ఉంది. ఇక 'కల్కి 2' సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందోనని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు.

## జైలర్ 2కి భారీ ఆఫర్

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ లేటెస్ట్ మూవీ 'జైలర్ 2' ప్రస్తుతం కేరళలో షూటింగ్ జరుపుకుంటోంది. గతంలో వచ్చిన 'జైలర్' చిత్రానికి ఇది సీక్వెల్. దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ సినిమాను పూర్తి స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతున్నాడు. ఇక సినిమా షూటింగ్‌లో ఉండగానే ఈ చిత్ర రైట్స్ కోసం భారీ డిమాండ్ నెలకొన్నట్లు కోలీవుడ్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. ఓ బడా నిర్మాణ సంస్థ 'జైలర్–2' చిత్ర థియేట్రికల్ రైట్స్ కోసం అదిరిపోయే ఆఫర్ ఇచ్చిందట. ఈ స్థాయిలో ఆఫర్ రావడం.. అది కూడా సినిమా షూటింగ్‌లో ఉండగానే అంటే ఈ సినిమాకు ఎలాంటి క్రేజ్ ఉందో అర్థం



చేసుకోవచ్చు. కానీ, 'జైలర్ 2' మేకర్స్ మాత్రం ఈ ఆఫర్‌ను రిజెక్ట్ చేసినట్లు తెలుస్తోంది. వారు ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యేసరికి డీల్ క్లోజ్ చేయాలని చూస్తున్నారట. మరి 'జైలర్ 2' చిత్ర రైట్స్ ఎలాంటి రికార్డ్‌ను సెట్ చేస్తాయో చూడాలి. ఇక ఈ సినిమాలో రమ్యకృష్ణ, యోగిబాబు, మిర్నా మీనన్ ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తుండగా శివ రాజ్‌కుమార్ గెస్ట్ పాత్రలో కనిపిస్తారు.

## షూట్‌కు పవన్ రెడీ?

పవన్‌కళ్యాణ్ నటిస్తున్న'హరిహరవీరమల్లు' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాను దర్శకుడు జ్యోతికృష్ణ డైరెక్ట్ చేస్తుండగా ఇప్పటికే మెజారిటీ షూటింగ్ పూర్తి చేసుకుంది. పవన్ మరికొన్ని రోజులు మాత్రమే షూటింగ్ చేయాల్సి ఉంది. అయితే, ఆయన రాజకీయంగా బిజీగా ఉండటంతో సినిమా షూటింగ్ ఆలస్యం అవుతూ వస్తోంది. కాగా, ఇప్పుడు సినిమాను పూర్తిచేసేందుకు పవన్ రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది.సినిమా బ్యాలెన్స్ షూట్ కోసం పవన్ కాల్షీట్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. మే నెలలో పవన్ సినిమా షూటింగ్ జరుపుకుంటాడని సినీసర్కిల్స్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో ఇప్పుడు మరోసారి 'హరిహర వీరమల్లు' హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సినిమాలో అందాల భామ నిధిఅగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. బాబీ డియోల్, నోరా ఫతేహి ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. సినిమాకు ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఏఎం రత్నం ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు.